# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

జనవరి 3, 2021 | సంపుటి 1, సంచిక 2 | 20 పుటలు


## ఈ సంచికలో...


సమాజ వార్తవాహిని...........2,3






కీర్తి కిరీటాలు ................... 4-6





సంపాదకీయం & ముఖాముఖీ ... 7





బహిరంగ వేదిక...................8





ఆలంబన క్షేత్రం ................. 9






సౌభ్రాతృత్వ పేజీలు ......10-15






ప్రతిభాస్థలి ......................16





భువన కరణం..................17






ఐక్యవేదిక విశేషాలు ......18-20





## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీ లో).

## సమాజ వార్తవాహిని

# డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్, డైరెక్టర్లకు ఘన సన్మానం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ డవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గా నియమితులైన కంటిమహంతి అనూష పట్నాయక్, తోటి 12 మంది డైరెక్టర్లకు కృష్ణాజిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు గుమ్మా ఉమా శంకర్ పట్నాయక్, ప్రధాన కార్యదర్శి బి. శివకుమార్ పట్నాయక్ ఆధ్వర్యంలో. అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడ లోని అలంకార్ ఇన్ హోటల్ లో అత్యంత ఘనంగా సత్కార కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసి కమిషన్ సభ్యులు పక్కి దివాకర్ గారు, జాతీయ శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ డీవీ కృష్ణారావుగారు, ప్రముఖ న్యాయవాది ఎస్ యన్ కే మహంతి గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం ముఖ్య సలహాదారులు అక్కుమహంతి రాజా గారు, అంతర్జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఎన్ వీ రావు, అంతర్జాతీయ బీసీ సంఘం కార్యదర్శి బాయన శేఖర్ బాబు హాజరై ప్రసంగించారు.

వెనక బడిన బీసీల అభ్యున్నతే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 59 బీసి కులాలకు కార్పోరేషన్లను ఏర్పాటు చేసి దేశ చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలకు రూపకల్పన చేయటం, బీసీలను ప్రగతి పదంనైవు తీసుకెళ్లేందుకు నాంది పలకడం గొప్ప విషయమన్నారు. అధిక సంఖ్యాకులైన బీసీలు కలిసికట్టుగా నిలబడి అన్నింటా ఐక్యంగా ముందుకు సాగాలని వ్యక్తలు సూచించారు. అనంతరం శిష్టకరణ డవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ అనూష పట్నాయక్ మాట్లాడుతూ, సమాజంలో మేధావి వర్గంగా ఉండే శిష్టకరణాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటు తనానికి గురయ్యారని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ద్వారా తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

అనంతరం కృష్ణా జిల్లా శిష్టకరణ సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో ముఖ్య అతిథుల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ డవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ అనూష పట్నాయక్, డైరెక్టర్లు సదాశివుని కృష్ణ, కంటి మహంతి చంద్రమౌళి , దండుమహంతి లక్ష్మణరావు, కుప్పిలి వెంకటరమణ మూర్తి, కస్పా రవికుమార్, పక్కి రామకృష్ణ, ఉరిటి అప్పారావు, వాడ్రంగి అరుణ కుమారి గొట్టిపల్లి శారద, డబ్బీరు అలేఖ్య, పోతుమహంతి నాగమణి, వూటపల్లి రాధలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ముందెన్నడూ లేని విధంగా శిష్టకరణ డవలప్ మెంట్ కార్పోరేషన్ ఏర్పాటు కావటం, మన సామాజిక వర్గానికి సేవచేసేందుకు కార్పోరేషన్ లో డైరెక్టర్లుగా తమకు చోటుకల్పించటం అదృష్టంగా బావిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా శిష్టకరణ సంఘం నాయకులు కంటిమహంతి సూర్య నారాయణ, పట్నాయకుని ఉమా మహేశ్వర రావు, గుమ్మా రాధిక పట్నాయక్, బలివాడ రాజీవ్ లత పట్నాయక్, బలివాడ మల్లేశ్వర రావు, బి. లక్ష్మి, అల్లిన రవి కుమార్, యూత్ విబాగం జిల్లా అధ్యక్షుడు నందివాడ గోపి, శిష్టకరణ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కోశాధికారి ఉరిటి పార్వతీశ్వరరావు, అదనపు ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణ రావు, మహిళా కార్యదర్శి అరసాడ సత్యలక్ష్మి, కంటిమహంతి శంకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు

- సేకరణ: సత్యనారాయణ మూర్తి పి.

# విజయనగరం వాస్తవ్యులు నిర్మించిన "జై పైడిమాంబ" చిత్రం

ఆంధ్ర ప్రదేశ్, విజయనగరం పట్టణంలో కొలువై ఉన్న శ్రీ పైడితల్లిఅమ్మవారి కథావృత్తాంతమును "జై పైడిమాంబ" అనే పేరుతో తెలుగులో మన బంధువులు శ్రీ సదాశివుని శ్రీనివాస్ పట్నాయక్ గారి దర్శకత్వం లో నిర్మిస్తున్నారు. పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భం లో ఈ చిత్రం టీజర్ విడుదల చేశారు.

శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు గారు కళా దర్శకుడిగా తమ ప్రతిభను చాటగా, శ్రీ సదాశివుని శివ గారు గ్రాఫిక్స్ అందించారు.

ఈ సినిమాలో బాలనటిగా విజయనగరం నివాసి శ్రీ పట్నాయకుని ప్రమోద్ కుమార్ గారి పుత్రిక పట్నాయకుని విష్ణుప్రియ నటించింది.

ఈ చిత్రం విజయవంతం కావాలని లేఖ బృందం, లేఖ పాఠకులు శ్రీ పైడిమాంబను ప్రార్దిద్దాం.

- సేకరణ: డొంకాడ అనంత ప్రసాద్



# సమాజ వార్తవాహిని

## కార్తిక మాస వన సమారాధన ల్లో మన కుటుంబాలు

కరోనా నేపథ్యంలో వివిధ దేశాలు, రాష్ట్రాల్లో ఉన్న మన కుటుంబాల సామూహిక కార్తిక వన సమారాధనలు ఈ సంవత్సరం చాలా తక్కువ గానే జరిగాయి.

ఈ సంవత్సరం కార్తిక వన సమారాధన ల్లో ముఖ్యంగా రాజమండ్రి శిష్ట కరణ సమితి, విజయనగరం జిల్లా గరివిడి శిష్ట కరణ సంఘం మరియు కుటుంబాల వారు కార్తిక వన సమారాధనలు ఆనందోత్సవాల నడుమ బంధువులతో జరుపుకున్నారు.



రాజమండ్రి శిష్ట కరణ సమితి వారు కార్తిక దామోదర వన సమారాధన లో సామూహిక సత్యనారాయణ వ్రతం చేస్తున్న దృశ్యం. రాజమండ్రి వారు ప్రతి సంవత్సరం కార్తీక వన సమారాధన రోజున సామూహిక సత్యనారాయణ వ్రతం చేస్తారు.

వనభోజనం చేయడంవల్ల ఆధ్యాత్మిక ఫలితాలు, ఆరోగ్యంతో పాటు ప్రజల్లో ఆత్మీయతానురాగాలు పెంపొంది సామాజిక సామరస్యతకు, సమైక్యతకు దోహదం చేస్తుంది. ఆనందానికి సంకేతం వచ్చుదనం, దాన్ని పంచుకుంటూ ఆనందాన్ని మనసులో నింపుకొంటూ చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ఆటపాటలతో, నృత్య గీతాలతో ఆనందంగా గడుపుతారు. వనంలోకి వెళ్ళి ఉసిరి చెట్టు కింద, లేదా ఇతర చెట్ల క్రింద చక్కగా వంట చేసుకుని, పరమేశ్వరుడికి మహా నైవేద్యం పెట్టి, అందరూ ఒక్కటిగా వండుకున్న పదార్థాలు తిని, ఆ ప్రకృతి అనుగ్రహాన్ని, పరమాత్మ అనుగ్రహాన్ని పొంది ఆనందంగా గడపడాన్ని వన భోజనమని పేరు. వనభోజనం ఎందుకు నిర్దేశించారో అందుకే చేయాలి.

రాబోయే సంవత్సరంలో భగవత్ కృపతో కరోనా అంతమై కార్తిక వన సమారాధనలు వైభవంగా, ఆనంద, ఉత్సవాలతో జరుపుకుందాం.

- సేకరణ: డొంకాడ అనంత ప్రసాద్

## భువనేశ్వర్ అధ్యక్షులుగా భీమారావు



రఘుపాత్రుని భీమారావు గారు ఇటీవల శిష్టకరణం అసోసియేషన్, భువనేశ్వర్, అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

వారి సందేశాన్ని లేఖ మీకు అందిస్తోంది.

My Father is Late Sri Raghupatruni Naryana Murthy. He completed his education from Berhampur. His first posting was Purushotamapur, near AP check post. My grandfather Raghupatruni Venkatappa Rao was an astrologer to Parlakhmundi King and basically he was a school teacher. My mother is Late Smt Raghupatruni Laxmi Kantam from Kuppiliy family. She was not only born in Kuppili village, she also gave me birth in Kuppili village. We are three brothers. I am the eldest. My younger one is Dr. Raghupatruni Gajapathi Rao, retired as Scientific officer G from Atomic Energy and settled at Chinnamusiridivada, Visakhaptnam. His wife Seshulata is from Jonnumahanthi family, Rajamundry. My youngest brother is Sri R E Ch Jayadev, advocate at Rajam. His wife Smt Sujata is from the Koppana family, Palakonda. I studied at Srikakulam, Laveru, Saluru, Vizianagram, Visakhapatnam and Dhanbad. My wife is Ashalata, popularly known as Jagada in siblings and relatives from Thonnangi family, Visakhaptnam. My daughter was given to the Balivada family, Sri Ananda Rao [father in law of her] from Mandasa. My son married Ms. Rubeena Khan. I am grateful to my parents who brought me up with their hardship. My tears roll down whenever I recollect their struggle to make me highly qualified with high moral values. We all are living happily with the blessings of my parents and good wishes of my siblings and relatives. At this juncture I thank Sistakaran Association; Bhubaneswar elected me as President of the association. I request all the association members, relatives, siblings and my family to cooperate with me, support me and give good suggestions for the development of our community. Regards

## కీర్తి శేషులైన "వారం వారం తెలుగుహారం" సృష్టికర్త

"వారంవారం తెలుగుహారం" వెబ్ సీరీస్ శీర్షికన తెలుగు భాషావేత్తలను పరిచయంచేసిన మన శిష్టకరణ జర్నలిస్టు, కరోనా మహమ్మారికి బలైపోయిన కీ.శే.పట్నాయకుని వెంకటేశ్వరరావు గారు, శ్రీకాకుళంలో కావుగోదేటివలసలో జన్మించారు. ఎం.ఏ. బి.ఎల్. చదివిన వీ.ఆర్., తన పెంపుడు తండ్రి ఐన మేనమామ తమ పోలీసు డిపార్టుమెంటులో ఉద్యోగం వేయిస్తామన్నా ఛాకీవనం కాలదన్ని పత్రికారంగంలో అడుగుపెట్టారు. మూడున్నర దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో విలేకరి నుండి డెప్యూటీ న్యూస్ ఎడిటరుగా ఎదిగారు. కవితలు రాయడం, సమీక్షలు చేయడం, పుస్తకపఠనంలో ఉన్న తృప్తి మరి దేంట్లో లేదంటాడాయన. మాతృమూర్తి, మాతృభాష అంటే ఎనలేని మమకారం. కనుమరుగవుతున్న తెలుగు భాష పునరుజ్జీవనం కోసం నడుము బిగించిన ఈ వీరుడు ఉద్యమం బాట పట్టాడు.

1999 సంవత్సరంలో మా రాష్ట్రంలో జరిగిన సూపరు సైక్లోను కవరేజీ కోసం మూలమూలలా పర్యటించి బాధితుల్ని పరామర్శించి అద్భుతమైన రిపోర్టు తయారుచేసారు. ఈనాడు ఎం.డి. శ్రీ కిరణ్ గారు ప్రత్యేకించి వీ.ఆర్‌ని ప్రశంసించి రివార్డు ఇవ్వడం తన జీవితంలో మరచిపోలేని మధురఘట్టం అని అనేవారాయన.



మా కవి మిత్రుల మాటల్లో...

"ఆయన సహృదయతకు మారుపేరు
సౌమ్యతకు మరో పేరు
కార్యదక్షతకు నిలువెత్తు నిదర్శనం
క్రమశిక్షణకు నిర్వచనం
మృదుభాషిత్వానికి పుట్టినిల్లు
సాధుస్వభావానికి సంతకం
అన్యాయం ఎదుర్కోవడంలో వజ్రాయుధం"



ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో వెంకటేశ్వరరావు

# కీర్తి కిరీటాలు

## శిల్ప చిత్ర సవ్యసాచి

శ్రీ చౌదరి సత్యన్నారాయణ పట్నాయక్ గారు 1925 డిసెంబర్ ఆరో తేదీన శ్రీకాకుళం జిల్లా బాదం అనే పల్లెలో జన్మించారు.

తండ్రి గారు నిర్వహించిన కరణం బాధ్యతలు కూడా వీరు కొంతకాలం నిర్వర్తించారు. వీరికి నటరాజ, విద్యా భూషణ్, శాంతి స్వరూప్, రవిశంకర్ పట్నాయక్ నలుగురు సంతానం. చివరి వారయిన రవిశంకర్ పట్నాయక్ ప్రస్తుతం విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఫైనార్ట్స్ విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్నారు. వీరు కూడా ఆధునికశిల్ప శైలిలో గుర్తింపు పొందారు.

అజంతా గృహాలు చిత్రకళకు ప్రసిద్ధి, ఎల్లోరా గృహాలు శిల్పకళకు ప్రసిద్ధి. ఇది చరిత్ర మనకు అందించిన సంపద. రెండు ప్రాచీనమైనవే. అయినప్పటికీ అవి ఎప్పటికీ నవీనమే. పండిత పామరులను అబ్బురపరిచే చిత్రశిల్పకళాకారుల సృజనే. లలిత కళల్లో వీటిని ప్రధానమైనవిగా గుర్తింపు తెచ్చాయి.



దేశ స్వాతంత్ర్య అనంతరము సాంకేతికంగా అప్పుడే బుల్లి బుల్లి అడుగులు వేస్తున్న కాలమది. కళాకారులకు అంతగా మనుగడ లేని క్లిష్ట పరిస్థితులలో మన దేశం గర్వించదగ్గ దేవి ప్రసాద్ రాయ్ ప్రిన్సిపాల్ గా ఉన్న స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ లో పొందిన శిక్షణ వారి జీవితాన్ని మలుపు తిప్పింది. చిత్రకళలో పాటు చివరి సంవత్సరంలో శిల్పకళ అభ్యాసం కూడా చేశారు. అటు పిమ్మట దేవీప్రసాద్ రాయ్ చౌదరి గారి శిష్యరికంలో వారు తయారు చేస్తున్న భారీ కాంస్య విగ్రహాల్ని పరిశీలిస్తూ తన శిల్పకళా నైపుణ్యానికి మెరుగులు దిద్దుకున్నారు. దేవీప్రసాద్ రాయ్ చౌదరి, పణిక్కర్ దగ్గర కొంతకాలం పనిచేసి వారి



ప్రోత్సాహంతో పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు లోని ట్రైనింగ్ కాలేజీ లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు కొంతకాలానికి ట్రైనింగ్ కాలేజ్ నుండి గుంటూరులోని మహిళా కళాశాలలో ఆచార్యులుగా నియమించబడి చిత్రకళా సాధన చేస్తూ గుంటూరులోనే స్థిరపడ్డారు. అలా మొదలైన వారి ప్రయాణం 1975 వ సంవత్సరం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారి ఆధ్వర్యంలో లోహశిల్పాలు-టెర్రకోట ప్రభావం అనే అంశంపై పరిశోధన నిమిత్తం ఆయన చేసిన ఉత్తరభారతదేశ యాత్రలో భాగంగా శిల్ప కళారీతి పరిశీలించి పరిశోధనాత్మక పత్రాన్ని యూనివర్సిటీ అందించారు.

ఒక శిల్పిగా రాణించాలంటే సృజనతో పాటు శారీరక శ్రమ కూడా చేయాలి. మృణ్మయ, సుధా, లోహ, శిలా, దారు ఇలా పంచ మాధ్యమాలలో పట్నాయక్ గారికి అపారమైన ప్రజ్ఞ ఉంది. చిత్రకారుడే కాకుండా శిల్పకళలోనూ అనేక మాధ్యమాలలో వారు ప్రదర్శించిన ప్రతిభ కళాకారునిగా వారిని ఉన్నతున్ని చేసింది. ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేస్తుంది. చిత్రకారునిగా తొలి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకడెమి కి ఆయన ఐదు సంవత్సరాలు అధ్యక్షులు గా సేవలందించారు శిల్పకళ అధ్యాపకునిగా పదవీ విరమణ అనంతరం పూర్తిస్థాయిలో శిల్పకళా రంగానికే అంకితమై ఆంధ్రప్రదేశ్లో కాంశ్య విగ్రహాలు నెలకొల్పాలంటే మద్రాసు వెళ్లాలి అనుకునేవారిని తనవైపుకు తిప్పుకుని విజయం సాధించారు. ఈ విజయానికి వారి విభిన్న రీతులలో రూపొందించిన శిల్పాలు, సహజత్వం ఉట్టిపడేలా సజీవ మూర్తుల విగ్రహాలు ఎంతగానో దోహద పడ్డాయి. మద్రాసులో మహా మహా శిల్పులు ఉన్నప్పటికీ వీరి సృజణాత్మక నైపుణ్యం తో పోటీ రంగం రాణించారు. బోధనాధ్యాపకులుగా సుదీర్ఘకాలం పనిచేయటం, శిల్ప నిర్మాణ దశ నుండి తుది వరకు అందమైన శిల్పాన్ని ఎలా తయారవుతుంది అనే విధానాన్ని వివరించగలరు.

ముఖ్యంగా లోహ శిల్పంలో పూతపూసే ప్రక్రియ నేటికీ కొత్త పుంతలు తొక్కుతున్నా, గతంలోనే ఎన్నో ప్రయోగాలు చేసాసారు. బహుళ ప్రాచుర్యం పొందిన బాక్స్ మౌల్డింగ్ మరియు కాస్టింగ్ లో ఆయనది అందెవేసిన చేయి. పోత అనంతరం ఎటువంటి అవసరం లేకుండా అనేక రసాయనాతో కలరింగ్ సహజ శైలిలో ఆవిష్కరించడంలో పట్నాయక్ గారు చేయని ప్రయోగం లేదు. చేయి తిరిగిన శిల్పికి ఏ మాధ్యమైనా, ఏ శిల్పమైనా తన హస్త కళానైపుణ్యంతో అద్భుతంగా మలచగలరు. శిల్పం చేత శిల్పికి పేరు వస్తుందా, శిల్పిచే శిల్పానికి పేరు వస్తుందా అంటే రెండూ అంటారు. ఒకటి లేనిది మరొకటి లేదు. ఎన్ని ప్రయోగాలు, ఎన్ని మాధ్యమాలు, అటు చిత్రకళ, ఇటు శిల్ప కళ రెండూ రెండు కళ్ళు వారికి. చిత్రకళలో



శ్రీ చౌదరి సత్యన్నారాయణ పట్నాయక్ గారు.


కూడా వారు చిత్రించిన సహజ చిత్రాలు, నైరూప్య చిత్రాలు, కుడ్య చిత్రాలు పలు జాతీయ – అంతర్జాతీయ ప్రదర్శనలలో అమ్ముడుపోయాయి.


టాంక్ బండ్ పైన నెలకొల్పిన చారిత్రిక మూర్తుల విగ్రహాలు, అసెంబ్లీ ప్రాంగణంలో ప్రతిష్టించిన మహాత్ముని విగ్రహం వీరికి మంచి పేరు తెచ్చిపెట్టాయి. తొమ్మిది పదుల వయసులో కూడా తన దగ్గరికి వచ్చిన వారితో ఆప్యాయంగా ఫిలాసఫీ ఆఫ్ ఆర్ట్స్, ఈస్తటిక్స్ గురించి అనర్గళంగా చెప్పగలగడం ఈ తరం కళాకారులకు శ్రవణానందకరం అత్యంత ప్రయోజనకరం కూడాను. గరిక, సువర్ణ, మరకత, మణిమయా, తుప్పు తునక కాదేది శిల్పి కనర్హం అన్నట్లు పట్నాయక్ గారు శత మాధ్యమాలలో శిల్పం చెక్కగల సృజనాత్మక శిల్పకళద్రష్ఠ అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.


ఇటీవల ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య వారు విశాఖలో జరిగిన చిత్ర ప్రదర్శనలో పట్నాయక్ను సత్కరించి వారి భాషణాన్ని మరొకసారి నేటి కళాకారులకు వినిపించారు.

మూలం:

https://64kalalu.com/sculptor-csn-patnayak/







# కీర్తి కిరీటాలు

## "శివ్వాం" కు గౌరవ డాక్టరేట్



ప్రముఖ బాల సాహితీ వేత్త శివ్వాం ప్రభాకర్ గారికి వారి సేవలకు ప్రతిఫలంగా గౌరవ డాక్టరేట్ లభించింది. యూనివర్సల్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యములో తమిళనాడు రాష్ట్రంలోని హోసూరులో " ఇండియన్ అంపైర్ యూనివర్సిటీ ద్వారా తేదీ 19 -12 -2020 శనివారంనాడు గౌరవ డాక్టరేట్ ల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానో పాధ్యాయునిగా అలాగే బాలసాహిత్యంలో శివ్వాం ప్రభాకరంగారి విశిష్ట సాహితీ సేవలను పరిగణలోనికి తీసుకున్న యూనివర్సిటీ " సాహిత్యంలో ఈ గౌరవ డాక్టరేట్ " ప్రధానం చేసింది. ఈ సందర్భంగా సాహితీ మిత్రులు, పుర ప్రముఖులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లేఖ తరపున వారికి హృదయపూర్వక అభినందనలు తెలియ చేస్తున్నాం

- సేకరణ: జె వి చంద్రబాబు




## చింపేసావమ్మా !!!


షణ్ముఖ ప్రియ

ఇండియన్ ఐడల్ 2020 వేదికపై మన షణ్ముఖ ప్రియ నుండి మరొక దిమ్మతిరిగే ప్రదర్శన తరువాత, 'స్కాం 1992' చిత్రం ప్రధాన నటి శ్రేయా ధన్వంతరి తెలుగులో ఆ ఒక్క తెలుగు మాటతో షణ్ముఖ ప్రియ ప్రదర్శనను సంక్షిప్తీకరించారు! అది అర్థంకాని యాంకర్ 'సబ్ టైటిల్స్' అడగగా, వెంటనే మన యువ తార "మతలబ్ ఫాడ్ దియా" అని ప్రతిస్పందించింది.

నిస్సందేహంగా ఒక సూపర్ స్టార్ అవతరించడం మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. గాయనిగా ఆమె తిరుగులేని ప్రతిభను పక్కన పెడితే, ఈ యోడెల్లింగ్ రాణి కి వినోద పరిశ్రమలో విజయం సాధించడానికి కావలిసిన రంగస్థల ఉనికి, సమతుల్యత, తక్షణ స్పందన అన్నీ ఉన్నాయి.

విజయనగరం జిల్లా పార్వతీపురంలో పుట్టి శ్రీకాకుళం జిల్లా పాలకొండలో పెరిగిన షణ్ముఖ ప్రియ చిన్నప్పటి నుంచి టీవీ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన సంగతి తెలిసిందే. 10 సంవత్సరాల క్రితం జీ తెలుగులో "లిటిల్ చాంప్" గా ఉన్న నాటి నుండి నేటి "ఇండియన్ ఐడల్" వరకు, తన స్ఫూర్తిదాయక మైన ప్రయాణానికి ఆమె తన తల్లిదండ్రులకు పూర్తి క్రెడిట్ ఇస్తుంది.



ఆమె గురించి మరింత తెలుసుకోండి ఇక్కడ:

indian idol shanmukhapriya : దుమ్ము రేపుతున్న షణ్ముఖ ప్రియ | Chourasta

Scam 1992 Team Mesmerized By Shanmu-khapriya's Performance (lehren.com)

Shanmukha Priya Yodels Her Way Through At Indian Idol 2020 (lehren.com)

Singer Shanmukha Priya indian idol season 12 - Sakshi

https://www.youtube.com/watch?v=S1RTqlIkbqY

https://www.youtube.com/watch?v=KrZ_3o3UrSc

https://www.youtube.com/watch?v=Z_ROq4JIPO0

## నాసాలో భారత్ కు ప్రాతినిధ్యం వహించనున్న నితీష్ పట్నాయక్

ఏప్రిల్ లో ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక నాసా హ్యూమన్ ఎక్స్ ప్లోరేషన్ రోవర్ ఛాలెంజ్ 2021లో, డిఎవి పబ్లిక్ స్కూల్ చంద్రశేఖర్ పూర్ కు చెందిన 4 మంది విద్యార్థులు టీమ్ లీడర్ తో సహా దేశం నుంచి మొట్టమొదటి స్కూలు టీమ్ కు ప్రాతినిధ్యం వహించనున్నారు. 12వ తరగతి (టీమ్ లీడర్) రిషికేశ్ అమిత్ నాయక్, 11వ తరగతి కి చెందిన నితేష్ పట్నాయక్, 10వ తరగతికి చెందిన అంకన్ మొండల్, 9వ తరగతి కి చెందిన తన్వి మల్లిక్ 10 మంది సభ్యుల బృందంలో అంతర్జాతీయ ఈవెంట్ కు ఎంపికయ్యారు. నవోన్మేష్ ప్రసార్ స్టూడెంట్ ఆస్ట్రానమీ టీమ్ (NaPSAT) దేశవ్యాప్తంగా నేషనల్ నవోన్మేష్ ప్రసార్ ఫౌండేషన్ ద్వారా రూపొందించబడ్డ విద్యార్థి ఇన్నోవేటర్ లతో కూడిన ది. DAV పబ్లిక్ స్కూల్ చంద్రశేఖర్ పూర్ విద్యార్థులు రోవర్ మేకింగ్ మరియు చంద్రునిలో ఎదుర్కొన్న నిజజీవిత సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో వారి థీమ్ ను ప్రదర్శించారు, ఇది శాస్త్రవేత్తలచే బాగా ప్రశంసించబడింది. అంతరిక్ష పరిశోధన, రోవర్లు, రాకెట్, ఉపగ్రహ పరిశోధనల్లో యువ ఆవిష్కర్తను నాసా ఈ ఈవెంట్ ద్వారా ఎంతో ఎక్స్ పోజ్ చేస్తూ ప్రోత్సహిస్తోంది. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సి.సతాపతి గర్వించదగ్గ విద్యార్థులను, వారి గైడ్ టీచర్ జ్యోతి రంజన్ మొహంతిని ఇవాళ సన్మానించారు మరియు ఈ మెగా ఛాలెంజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.



*మూలం:*

NASA Rover Challenge - 2021 (davcsp.org)

# కీర్తి కిరీటాలు

## ప్రైడ్ అఫ్ రాయపూర్, నేహా పట్నాయక్

ఇప్పటికే ఆమె సాధించిన పలు విజయాల జాబితాలో మరిన్ని జోడిస్తూ, కుమారి డబ్బీరు నేహా పట్నాయక్, 2020 నవంబర్ 22న గంగా సదన్, శ్రీకాళహస్తిలో నిర్వహించిన భారతీయ సంస్కృతులు, సిటిజన్ వెల్ఫేర్ ఫోరం వారి నృత్య ఎక్స్ పో, కార్తీక నృత్యోత్సవాల్లో శివ నంది అవార్డులు, శ్రీ దూర్జటి గురు పురస్కారం, ఎపిజె అబ్దుల్ కలాం కు ఎక్సలెన్స్ అవార్డు మరియు జాతీయ గురు పురస్కారం అందుకున్నారు.

డబ్బీరు గోవింద్ రావు మరియు డబ్బీరు ధనలక్ష్మి దంపతుల కుమార్తె మిస్ పట్నాయక్, రాయ్ పూర్ లో 2016 నుంచి తన స్వంత డ్యాన్స్ అకాడమీ శ్రీ నటరాజ నృత్యాలయం, రాయ్ పూర్ లోని డబ్ల్యూఆర్ ఎస్ కాలనీలో నిర్వహిస్తూ, వందలాది మంది యువతకు శిక్షణ ఇస్తున్నారు.

ఆమె సాధించిన విజయాల సుదీర్ఘ జాబితా ఉంది:




సాంస్కృతిక రంగం

- కూచిపూడి, భరతనాట్యంలో జాతీయ పురస్కార గ్రహీత
- తెలంగాణ, ఢిల్లీ ఏపీ భవన్ రాష్ట్ర సాంస్కృతిక ప్రతినిధి
- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ 2019
- గ్లోబల్ ఎక్సలెన్స్ బుక్స్ ఆఫ్ రికార్డ్ 2019
- ప్రైడ్ ఇండియా కల్చరల్స్ అవార్డు 2019
- హైదరాబాద్ లో ప్రపంచ యువ గురువు సమ్మాన్ 2020
- వరల్డ్స్ యుంగెస్ట్ గురు 2020 కి గాను రాష్ట్రపతి అవార్డుకు నామినేషన్
- హైదరాబాద్ మిస్టర్ అండ్ మిస్ రన్ వే పోటీల్లో మిస్ తెలంగాణ రన్నరప్
- డ్యాన్స్ డైరెక్టర్ గా నెహ్రూ యువఉత్థాన్ ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం చే గౌరవించబడింది
- ఛత్తీస్ గఢ్ యొక్క 2020 యొక్క సశక్తి నారీ అవార్డుతో గౌరవించబడింది
- టాప్-9 షహర్ కీ దేవి అవార్డుతో సత్కరించబడింది
- ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు

క్రీడా రంగం


- బాడ్మింటన్ జాతీయాలు
- త్రోబాల్ జాతీయాలు
- వాలీబాల్ యొక్క ప్రాంతీయ క్రీడాకారిణి

విద్యా రంగం

- సీబీఎస్ఈ నుంచి ప్రతిభ గల విద్యార్థిని
- బి.కాం లో పట్టభద్రులు
- ప్రస్తుతం మాస్టర్స్ ఇన్ ఎకనామిక్స్ మరియు బి. ఎడ్. చేస్తున్నారు







क्रम संख्या S.No. 0038340

48121

केन्द्रीय माध्यमिक शिक्षा बोर्ड
CENTRAL BOARD OF SECONDARY EDUCATION
माध्यमिक विद्यालय परीक्षा
ALL INDIA SECONDARY SCHOOL EXAMINATION 2017
उत्कृष्टता प्रमाण पत्र
CERTIFICATE OF MERIT

यह उत्कृष्टता प्रमाण-पत्र / This Certificate of Merit is awarded to
कु० / कुमारी / Master / Ms. RISHIKA KARAKAVALSA
आत्मज / आत्मजा / Son/Daughter of
श्री / Shri RAVIKUMAR KARAKAVALSA
श्रीमति / Smt. SAURISH KARAKAVALSA
अनुक्रमांक / Roll No. 4106932
के विद्यार्थी/
Student of INDUS UNIVERSAL SCHOOL MALKAJGIRI R R DIST TL
को उत्तीर्ण विद्यार्थियों में से विशिष्ट शैक्षणिक योग्यता प्रदर्शित करने तथा सर्वाधिक अंक प्राप्त करने वाले 0.1 प्रतिशत विद्यार्थियों में आने के उपलक्ष में सम्मानित किया जाता है।
for outstanding academic performance and for being among the top 0.1 percent of successful candidates in
MATHEMATICS

दिल्ली/Delhi
दिनांक/Dated 21-10-2017
सचिव
Secretary

## రిషిక విద్యాఘనత



సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ ఈ) నిర్వహించిన సెకండరీ స్కూల్ పరీక్షలో తెలంగాణ, హైదరాబాద్ కు చెందిన సౌరిష్, రవి కరకవలస దంపతుల కుమార్తె రిషిక, గణితశాస్త్రంలో 100/100 మార్కులు సాధించారు.



IndUS Universal School
Encourage • Enlighten • Empower
Affiliated to CBSE, Delhi
Presents
APPRECIATION AWARD
to
Rishika Karakavalasa
for achieving the distinction
ALL INDIA MERIT CERTIFICATE
FOR SCORING 100/100 IN
MATHEMATICS
in Class X CBSE
Board Examinations 2019

## సంపాదకీయం

### ఇంక సెలవు, 2020!

మనం కొత్త సంవత్సరం లోనికి అడుగుపెడుతున్న ఈ సమయంలో , గడచిన సంవత్సరం లో మనం నేర్చుకున్న పాఠాలతో ముందుకు పోవడానికి ఇది సరైన సమయం. 20 20 సంవత్సరంలో జీవితకాలంలో ఎవరూ అనుభవించిన విషయాలను మనము చూశాము.



మనం ఊహించని విధంగా కొవిడ్-19 మనలను కుదిపేసింది . మొత్తం ప్రపంచానికి ముసుగు వేసి (మాస్క్ వేసి) జీవితాల్ని నిలువరించింది. ఈ మహమ్మారి మన యొక్క కొంతమంది దగ్గరి బంధువులు,ఆత్మీయులను బలి తీసుకొని మనకు చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. మన జీవన శైలిని తలక్రిందులుగా మార్చింది. మనం నెలలు తరబడి అనిశ్చిత, అంతులేని ఆందోళన తో గడపవలసి వచ్చింది.

ఇంకొక కోణంలో, ఇది క్రొత్త స్నేహితులు, దూరపు బంధువులు గురించి తెలుసుకోవడం/వారితో మాట్లాడటం గురించి ఉపయోగపడింది. ఇది నెలలు కాలంగా బయటి ఆహారం తినకుండా మనం జీవించగలమని చూపింది.. బయటకు వెళ్ళకుండా ఇంటిలోనే రోజులు తరబడి ఉండగలమని చూపింది. ఈ వైరస్ దాడితో మనుగడ సాగించడం/ఓడించడం మన మొదటి ప్రాధాన్యత అని చూపింది.

చివరిగా, తలవంచని మానవ శక్తిని భయపెట్టవచ్చు గానీ మట్టు పెట్టలేమనీ మరియు మనకు లభించిన మొదటి అవకాశపు జీవన విధానాన్ని పునరుద్ధరించుకొగలమని ఇది చెప్పింది. "అవసరమే ఆవిష్కరణలకు మూలం" అనే నానుడి ప్రస్తుతం మన జీవన శైలికి అనువర్తితం.

ఈ మన "లేఖ" కోవిడ్ లాకడౌన్ సమయం లో ఉద్భవించిన వార్తా సమాహారం. ఇది ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న, మన సమాజ వర్గ సభ్యుల మధ్య సమాచారానికి ఒక వారధి. చదవండి.చదివించండి. దీనిలో సమాచారాన్ని విస్తరించడానికి సహాయ పడండి.

2021వ నూతన సంవత్సరం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.

## ముఖాముఖీ

### "కార్యాలయాలు, పాఠశాలలు నేర్చుకునే దేవాలయాలు"

*ప్రపంచవ్యాప్తంగా తన సొంత సమాజానికి చెందిన కళాకారుల పురస్కారాలను గెలుచుకున్న ఒక గొప్ప వ్యక్తి ఇక్కడ ఉన్నారు మరియు గ్రామీణ పిల్లల కోసం గ్రంథాలయాలను స్థాపించడం ద్వారా అనేక సంపదలను సృష్టించి చివరకు బెంగుళూరు విశ్వవిద్యాలయం వారిచే గుర్తింపబడి దాని ప్రతిష్ఠాత్మక గౌరవ "డాక్టరేట్"తో సత్కరించబడ్డారు. అతను మరెవరో కాదు డాక్టర్ దబ్బీరు గోవింద రావు మరియు అతనిని ఇంటర్వ్యూ చేయడం లేఖ యొక్క అదృష్టం.*

*డాక్టర్ గోవింద రావు ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలోని జలుమూరు మండలంలోని బాసివాడ గ్రామానికి చెందినవారు. అతని తండ్రి డబ్బిరు సూర్యరావు మరియు తల్లి సరోజినమ్మ. సూర్యనారావు విలేజ్ కరణం గా పనిచేశారు. గోవింద రావుకు తొమ్మిది మంది తోబుట్టువులు ఉన్నారు మరియు అతను తన కుటుంబ వృక్షంలో ఆరో స్థానంలో ఉన్నారు. అతను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.*

**మీరు మీ ఉద్యోగాన్ని ఎలా చూస్తారు?**

ఇది ఉద్యోగం కాదు, వృత్తిపరమైన సేవ. నా కార్యాలయాలు, పాఠశాలలు నేర్చుకునే దేవాలయాలుగా నేను భావిస్తాను. నా ఒడిలో వర్ణమాల నేర్చుకోవడం నుండి నా విద్యార్థులు వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయుల నుండి రక్షణ మరియు పోలీసు రంగాల వరకు విజయాల ఎత్తుకు చేరుకున్నారు. 31 సంవత్సరాలలో నా ఉపాధ్యాయ విధులను నిర్వర్తిస్తున్నప్పుడు, నేను విద్యార్థుల తల్లిదండ్రుల హృదయాలను గెలుచుకున్నాను మరియు చాలా మంది ఉపాధ్యాయులకు ఒక ఉదాహరణగా నిలిచాను. ఇది నాకు గొప్ప సంతృప్తిని ఇస్తుంది.

*టీవీ కార్యక్రమాల ద్వారా చాలా మంది ఉపాధ్యాయులను కూడా ప్రేరేపించారు. అతను దేశభక్తి గీతాలను వ్రాస్తారు మరియు జాతీయ ఉత్సవాల్లో తన ప్రతిభను ప్రదర్శిస్తారు. పిల్లలకు గణితం గురించి వారి భయాలను తొలగించడానికి ప్రత్యేక తరగతులను నిర్వహించి మరియు గణిత ప్రాథమికాలను మరియు అవతారాన్ని భోదిస్తుంటారు. అతను విద్యతో పాటు పిల్లలకు క్రమశిక్షణను నేర్పించిన మరియు ప్రగతి మార్గాలను నిర్మించడం ద్వారా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును రూపొందించిన అత్యుత్తమ వ్యక్తి.*

**మేము అర్థం చేసుకున్నట్లు మీరు ఉపాధ్యాయునిగా అవార్డులు గెలుచుకున్నారు. అవునా?**

నాకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం జిల్లా స్థాయిలో మరియు 2017 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో లభించింది.

**లైబ్రరీ సేవల్లో మీ ప్రయాణం గురించి మాకు చెప్పండి.**

ఎపి లైబ్రరీ అసోసియేషన్‌లో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నేను లైబ్రరీలను స్థాపించడం ప్రారంభించాను. నేను నా గ్రామం నుండి మొదలుపెట్టి లైబ్రరీని రెండు లక్షల రూపాయల విలువైన పుస్తకాలు మరియు ఇతర వస్తువులతో అమర్చాను. తదనంతరం శ్రీకాకుళం జిల్లా అసోసియేషన్‌లో ప్రధాన కార్యదర్శి పదవిని చేపట్టాను. అప్పటి నుండి, నేను శ్రీకాకుళం జిల్లాలోని గ్రామాలలో 60 గ్రంథాలయాలను స్థాపించి, ఎనభై లక్షల రూపాయల విలువైన పుస్తకాలు మరియు ఇతర సౌకర్యాలకు ఏర్పరిచాము. ఈ విషయంలో నా సేవలను తెలుసుకున్న బెంగళూరు విశ్వవిద్యాలయం నాకు గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. గర్వంతో ఇది మరపురాని అనుభూతి.

**మీరు రికార్డ్ హోల్డర్. అది ఏమిటి?**

అదేవిధంగా గ్రామాల్లో మహాత్మా గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయడానికి దాతలను సంప్రదించి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో సుమారు ఐదు వందల విగ్రహాలను నిర్మించడానికి కృషి చేశాను. కంట్రీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ మరియు బ్రావో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నా కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేశాయి.



డాక్టర్ డబ్బీరు గోవింద రావు

**బాలరంజని గురించి చెప్పండి.**

మణివత్తుని నాగేశ్వరరావు బలరాంజని అనే సంస్థను స్థాపించారు మరియు నేను ఆయనతో చేరి ముఖ్య కార్యదర్శి పదవిని చేపట్టి, చిత్తూరు, కర్నూలు, గుంటూరు, నెల్లూరు, విశాఖపట్నం మరియు శ్రీకాకుళం జిల్లాల పిల్లల సంక్షేమం కోసం బాలరంజని శాఖలను స్థాపించాము.

**కరోనా దిగ్బంధం కాలంలో సాహిత్య కార్యకలాపాలు గరిష్ట స్థాయికి వికసించాయని మేము విన్నాము. వివరించండి.**

బంధువులను ఏకం చేయడానికి, నేను "కలం స్నేహితులు" (పెన్ ఫ్రెండ్స్) వాట్సాప్ గ్రూపులో అడ్మిన్‌గా చేరాను మరియు సాహిత్య రంగంలో ప్రతి ఒక్కరినీ వారపు కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ బంధువులందరినీ ప్రేరేపించాను. కరోనా సమయంలో ఏదైనా న్యూనత సంక్లిష్టత లోనుకాకుండా. పిల్లలు, యువకులు, పెద్దల నుండి పెద్దల వరకు అన్ని వయసుల వారిని నేను కవితలు, కవితలు, పాటలు, పెయింటింగ్ రాయడానికి ప్రేరేపిస్తుంటాను. ఈ ప్రక్రియలో, ప్రపంచవ్యాప్తంగా మన శిష్టకరణం సమాజంలో చాలా దాగిన ప్రతిభను చూశాను.

**మా పాఠకులకు ఏదైనా సందేశం?**

మన తోటి వారి సంక్షేమం కోసం మనం సాధ్యమైనంత ఎక్కువ పని చేద్దాం. ఇతరులకు మనం ఏదైనా మంచి పని చేస్తే మనం భగవంతుడిచే ఆశీర్వదించబడతాం. మన పిల్లలకు 'ఇవ్వడం అంటే జీవించడం' అని నేర్పాలి. ఇతరులను గుర్తిస్తే మనం గుర్తింపు పొందుతామని నేను విశ్వసిస్తాను. మనం చేసే పనిపట్ల సానుకూల దృక్పథం ఉండాలి. సేవ కావలిసిన వారందరికీ సేవ చేయండి. మనం సేవలను అందించే క్షణం మనదే కానీ తదుపరి కాదు. కాబట్టి మన ముందు తరాలకి స్ఫూర్తినిచ్చే విధంగా మన వెనుక ఏదో మంచిని వదిలివేద్దాం.

*ఐక్య ఆంధ్రప్రదేశ్ సమయంలో జాతీయ ఉత్సవాలు, ప్రజా అవగాహన కార్యక్రమాలు, యువత, పిల్లల సమీకరణ కార్యక్రమాలను నిర్వహించి మరియు శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండలంలో ఒక తాటిమీద పదివేల మంది పాల్గొన్న మెగా ఈవెంట్ నిర్వహించడం ద్వారా ప్రశంసలు అందుకున్నారు. పరిస్థితుల అనుగుణంగా పాటలు, కవితలు రాయడంలో నైపుణ్యం ఉన్నారు. చాలామంది అతని సలహాలను తీసుకుంటారు మరియు అది అతని ప్రతిభను ప్రతిబింబిస్తుంది. అతని బహుముఖ ప్రతిభను, అంకితభావానికి అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు, నంది అవార్డు, గ్లోబల్ పీస్ అవార్డు మరియు మొదలైనవి అతని కిరీటాన్ని అలంకరించాయి. అతను జాతీయ విపత్తుల సమయంలో నిధులను సేకరిస్తారు మరియు బాధితులకు సహాయం చేస్తారు. గోవింద రావు గారు ఉద్యోగులకి మరియు పదవీవిరమణ చేసిన వారికిసేవా విషయంలలో (సర్వీస్ మేటర్స్) తన సహాయాన్ని అందిస్తుంటారు.*

**లేఖ తన సేవలకు నమస్కరించి, అతనుమరింత ఎత్తుకు చేరుకోవాలని కోరుకుంటింది.**

# బహిరంగ వేదిక

## ప్రధానమంత్రి భారతీయ జనౌషధి ప్రాజెక్ట్ (పిఎంబిజెపి)

ప్రత్యేక కేంద్రాల ద్వారా నాణ్యమైన ఔషధాలను సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు అందించడానికి భారత ప్రభుత్వ ఔషధ శాఖ ప్రారంభించిన ప్రచారం ప్రధాన్ మంత్రి భారతీయ జనౌషాది పరియోజన (పిఎంబిజెపి).

ఈ కేంద్రాలు జెనరిక్ ఔషధాలు ను తక్కువ ధరలకు అందిస్తాయి. ఈ మందులు బయట మందుల దుకాణంలో దొరికే ఖరీదైన బ్రాండెడ్ ఔషధాల వలె నాణ్యత మరియు సమర్థత లో సమానంగా ఉంటాయి. మరి జనరిక్ ఔషధాలు అంటే ఏమిటి? అనే ప్రశ్న అందరిలో వస్తుంది. జనరిక్ ఔషధాలు అసంఘిటిత మరియు బ్రాండ్ పేరు లేని మార్కెట్ ద్వారా సరఫరా చేయబడతాయి. జనరిక్ ఔషధాలు పేరు మోసిన బ్రాండెడ్ ఔషధాలకు సమానమైన నాణ్యత తో పాటు, చవుకగా లభిస్తాయి. కొన్ని అందరికీ అవసరమైన జనరిక్ ఔషధాల ధరలు క్రింది విధంగా ఉంటాయి:

- ఆస్ప్రిన్ 150 మి గ్రా , 14 మాత్రలు గల స్ట్రిప్ రూ 2.70 పైసలు మాత్రమే.
- ఆమ్లోడిపైన్ 5 మి.గ్రా. 10 మాత్రలు గల స్ట్రిప్ రూ 2.90 పైసలు మాత్రమే.
- మెట్ ఫార్మిన్ హైడ్రో క్లోరైడ్ 500 మి.గ్రా 10 మాత్రలు గల స్ట్రిప్ రూ 5.15 పైసలు మాత్రమే.
- ఆస్ప్రిన్ ఎంటెరిక్ కోటెడ్ 75 మి.గ్రా. 14 మాత్రలు గల స్ట్రిప్ రూ 6.93 పైసలు మాత్రమే.
- అజిత్రో మైసిన్ 500 మి.గ్రా. ఫిల్మ్ కోటెడ్ 10 మాత్రలు గల స్ట్రిప్ రూ 80.60 పైసలు మాత్రమే.
- పారాసెటిమాల్ 500 మి.గ్రా. 10 మాత్రలు గల స్ట్రిప్ రూ 4.51 పైసలు మాత్రమే.

6700 కు పైగా కేంద్రాలు దేశ వ్యాప్తంగా పని చేస్తున్నాయి.

http://janaushadhi.gov.in/StoreDetails.aspx

700 జనరిక్ మందులు అందుబాటులో ఉన్నాయి. ఔషధాల జాబితా మరియు వాటి గరిష్ఠ రిటైల్ ధర

http://janaushadhi.gov.in/Data/PMBJP%20Product.pdf

ప్రొడక్ట్స్ వెతుకుటకు

http://janaushadhi.gov.in/ProductList.aspx

- సేకరణ: రవి కరకవలస





## శ్రీ మహామాయా దేవి ఆలయం

ఛత్తీస్ గఢ్ లోని బిలాస్ పూర్ జిల్లా రతన్ పూర్ వద్ద ఉన్న మహామాయ ఆలయం ఇద్దరు దేవతలు లక్ష్మీదేవి మరియు సరస్వతి దేవి లకి అంకితం చేయబడిన ఆలయం. ఇది భారతదేశమంతటా వ్యాపించి ఉన్న, దివ్య స్త్రీ రూపం, శక్తి దేవి యొక్క పుణ్యక్షేత్రాలైన, 52 శక్తి పీఠాలలో ఒకటి. రతన్ పూర్ ఒక చిన్న నగరం, ఇది దేవాలయాలు మరియు చెరువులతో నిండి ఉంది, ఇది ఛత్తీస్ గఢ్ జిల్లా బిలాస్ పూర్ నుండి సుమారు 25 కి.మీ దూరంలో ఉంది. మహామాయ దేవతను కొసలేశ్వరి అని కూడా పిలుస్తారు. ఈమె పాత దక్షిణ కోసల ప్రాంతం (ఆధునిక ఛత్తీస్ గఢ్ రాష్ట్రం) యొక్క ప్రధాన దేవత. 12 -13 వ శతాబ్దంలో రత్నపుర కాలచూరి పాలనలో ఇది నిర్మించబడింది. ఈ ఆలయం రత్నదేవ రాజు కాళీ దేవత దర్శనం చేసిన ప్రదేశంలోనే ఉన్నట్లు చెబుతారు.

- సేకరణ: మహేశ్వర్ నాగుమంత్రి







# ఆలంబన క్షేత్రం

## ఐక్యవేదిక తరుపున సోలెన్ ఫార్మా ఆదరణ

మన కుటుంబసభ్యులు అందరికి నమస్కారం.

ఈ కోవిడ్ పరిస్థితి లో ఆరోగ్య రక్షణ మామూలు రోజుల కంటే ఎక్కువ జాగ్రత్త అవసరం. దానివల్ల ఎంతోకొంత ఆర్థిక భారం మీద పడటం సహజం.

ఇటువంటి పరిస్థితులు ఆలోచించి శిష్టకరణ ఐక్యవేడిక తరుపున మా కంపెనీ మందులు 100 రోజులకు ఉచితముగా, అవసరము అయినవారికి నేరుగా కొరియర్ ద్వారా పంపుటకు నిర్ణయించటం అయినది అని తెలుపుటకు ఆనందిస్తున్నాము. మీ డాక్టర్ గారిని కలసి, కింది ప్రస్తుతము ఇచ్చిన మెడిసిన్ అవసరము అయితే ఈ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలుపగలరు.

అన్ని వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి మరియు ఇందులో ఎటువంటి ఫలాపేక్ష లేదు అని విన్నవించుకుంటున్నాము.

100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా పంపే మందులు:

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).


ఫోన్ : 8074800939

పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ ప్రొడక్ట్ లు అని గమనించగలరు.

- జె. వి.చంద్రబాబు, సోలెన్ ఫార్మా, హైద్రాబాద్.
8074800939.

## డాక్టర్ పాజిటివ్ హోమియో కేర్

డాక్టర్ పాజిటివ్ హోమియోకేర్ క్లినిక్‌లో పట్నాయక్స్ కమ్యూనిటీతో సంబంధం కలిగి ఉండటం మాకు చాలా సంతోషంగా ఉంది. మీ అందరికీ ప్రపంచ స్థాయి హోమియోపతి చికిత్స ద్వారా ఆరోగ్యం మరియు ఆనందాన్ని నిలబెట్టడానికి మా వంతు కృషి చేస్తాము. డాక్టర్ పాజిటివ్ హోమియోకేర్ క్లినిక్, 5 స్టార్ రేటెడ్ హోమియో క్లినిక్, ఇది శ్వాసకోశ, గ్యాస్ట్రిక్, స్కిన్, న్యూరోలాజికల్, కీళ్ల నొప్పులు, పీడియాట్రిక్ మరియు మహిళలకు సంబంధించిన రుగ్మతల చికిత్సలో శ్రేష్ఠత కోసం వైజాగ్‌లో ఉత్తమ హోమియో క్లినిక్‌ను స్థాపించడం జరిగింది. మీ పట్నాయక్ సంఘానికి ప్రత్యేకంగా 20% ప్రత్యేక రాయితీని అందిస్తున్నాము అని మేము తెలియజేయడానికి సంతోషిస్తున్నాము . మేము వీడియో కాల్ ద్వారా రోగులను సంప్రదించి, భారతదేశం మరియు విదేశాలలో ఏదైనా రాష్ట్రానికి కొరియర్ ద్వారా మందులను పంపిస్తాము. నియామకం కోసం మా బ్రాంచ్ మేనేజర్ శ్రీమతి లలితను సంప్రదించండి (PH: +91 70137 05205) .మా శాఖలు ద్వారకనగర్ 3 వ సందులో మరియు విశాఖపట్నంలో మధురవాడలో ఉన్నాయి.







## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







దిగువ ఇచ్చిన పేర్లతో రెండు వార్షిక స్కాలర్‌షిప్‌లను ప్రకటించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది.

**శ్రీ కరకవలస సీతారామ మూర్తి పట్నాయక్**
**& శ్రీమతి కరకవలస నవనీతం**
(యాప్రాల్, సికింద్రాబాద్)

మరియు

**శ్రీ వురిటి వెంకట రమణ**
**& శ్రీమతి వురిటి గిరిజ**
(పొందూరు, శ్రీకాకుళం)

ఇది శిష్టకరణం విద్యార్థుల (ఇంటర్ మరియు పదవ తరగతి) సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తి స్తుంది.

వీటిని నేరుగా విద్యార్థులకు అందజేస్తారు. ప్రతి విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.

2020-21 విద్యా సంవత్సరంలో పదో తరగతి, 12వ తరగతి (సీనియర్ ఇంటర్) ఉత్తీర్ణులైన శిష్టకరణం విద్యార్థుల కోసం ఇవి ఉద్దేశించబడినవి. బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇచ్చే ఈ అవార్డులు, ఎంపికైన వారికి ఒక సారి ఇవ్వబడతాయి.

ఈ విషయం ప్రచారం చేసి, అర్హత కలిగిన శిష్టకరణం విద్యార్థుల పేరు మరియు ఇతర వివరాలను మాకు తెలియజేయమని కోరుతున్నాము.

Ge.kravi@gmail.com

లేదా 9652233372 సంప్రదించండి .

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## డా. రఘుపాత్రుని శ్రీకాంత్ గారికి "నృత్య తపస్వి" అవార్డు

ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరిజిల్లా కేంద్రం ఏలూరు లో గల అభినయ నృత్య భారతి వారి రజతోత్సవ వేడుకలు సందర్భంగా 26-12-2020 నాడు జరిగిన కార్యక్రమంలో అందుకున్న మన శిష్టకరణ ప్రముఖ నాట్యగురువులు , శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యులు, నృత్యనికేతన్ వ్యవస్థాపకులు డా.రఘుపాత్రుని శ్రీకాంత్ గారికి "నృత్య తపస్వి" అవార్డు ప్రదానం జరిగింది. వారికి లేఖ తరపున అభినందనలు.




## గరివిడి - గుర్ల - మెరకముడిదాం శిష్టకరణ సంఘం నూతన కార్యవర్గ బృందం ఎన్నిక

గరివిడిలోని శిష్టకరణ కల్యాణ మండపంలో జి.జి.ఎం (గరివిడి - గుర్ల - మెరకముడిదాం) శిష్టకరణ సంఘం 27-12-2020 నాడు నిర్వహించిన ఎన్నికల్లో కొత్త కార్యవర్గ బృందం ఎన్నుకోబడింది.

నూతన అధ్యక్షులు శ్రీ కొట్టు ఉమామహేశ్వరరావు గారికి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్.వి.జగన్నాథరావు గారికి, సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీనివాసరావు గారికి, కోశాధికారి శ్రీ రమణమూర్తి గారికి లేఖ తరపున అభినందనలు తెలియ చేస్తున్నాము.



## పక్కి దివాకర్ గారికి సత్కారం

బి.సి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ విజయవాడ ఆధ్వర్యంలో ఆదివారం 20-12-2020 నాడు విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో, గౌరవనీయులైన బిసి కమిషన్ సభ్యులు శ్రీ పక్కి దివాకర్ గారిని సత్కరించారు. ఈ సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్.వి.రావు, సభ్యులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు, శ్రీ గుమ్మ ఉమాశంకర్ పట్నాయక్ గారు, హాజరయ్యారు. దివాకర్ గారు గతంలో బీ సీ కుల సంఘాలను సంఘటిత పరచడంలో కీలక పాత్ర పోషించారు. ఆయనకు లేఖ తరపున శుభాకాంక్షలు అందచేస్తున్నాము.



## బిజెపి రాష్ట్ర మహిళామోర్చా ప్రధానకార్యదర్శిగా గొడబ ప్రేమాకుమారి

అఖిల భారత కాయస్థ మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు, విశాఖపట్నానికి చెందిన శిష్టకరణ యువతేజం శ్రీమతి గొడబ ప్రేమాకుమారి పట్నాయక్ గారు బిజెపి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళామోర్చా ప్రధానకార్యదర్శిగా ఎన్నికయినారు. మీరు మరిన్ని పదవులు అలంకరించి పార్టీ సేవలో, ప్రజల సేవలో ఇతోధికంగా పాల్గొని మంచిపేరు తెచ్చుకోవాలని లేఖ తరపున కోరుకుంటున్నాము.



## వై.ఎస్.ఆర్.సీ.పీ న్యాయ కార్యదర్శిగా కుప్పిలి మురళీధర్

సీనియర్ న్యాయవాది మరియు ఫోరం ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ (FLP) యొక్క అధ్యక్షులు శ్రీ కుప్పిలి మురళీధర్ గారు, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (YSRCP) న్యాయ కార్యదర్శిగా నియమితులైనారు.

కుప్పిలి అకాడమీ ఆఫ్ లా నడుపుతున్న మురళీధర్ అందరికి మరిన్ని సేవలందిస్తూ ఇంకా ఎదగాలని లేఖ తరపున ఆశిస్తున్నాం



# సౌభ్రాతృత్వ పుట — పశ్చిమ బెంగాల్



## పిక్నిక్ చేసిన ఖరగ్ పూర్ శిష్టకరణాలు

ఆన్‌లైన్ సమావేశాలు, దసర సంబారలు, లేఖలో శతాబ్ది కవరేజ్ వంటి ఐక్యవేదిక కార్యకలాపాలతో స్ఫూర్తితో ఖరగ్ పూర్ సభ్యులు మరిన్ని కార్యక్రమాలకు ఉవిళ్లూరు-తుండడం ఒక పిక్నిక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

శిష్టకరణ అసోసియేట్స్ సభ్యులు అనంతపట్నాయకుని మణి శంకర్ రావు గారు, మంత్రి బాల గంగాధర్ గారు, సాహిని శేఖర్ పట్నాయక్ గారు, జడ్డుమంత్రి రామకృష్ణ గారు, కరకవలస రామ్మోహన్ పట్నాయక్ గారు, అరషాడ శివ, కుప్పిలి దామోదర్ పట్నాయక్, వెంకట రమణ పట్నాయక్ మరియు ఖరగ్ పూర్ లోని అనేక ప్రాంతాల వారీగా కార్యకర్తల ఆధ్వర్యంలో, 27, డిసెంబర్, 2020 నాడు పిక్నిక్ నిర్వహించబడింది, దీనిలో 120 మంది పైగా అక్కడి వాస్తవ్యులు పాల్గొన్నారు.

మన అసోసియేషన్ యొక్క మహిళా విభాగం, ఆ రోజు వివిధ కార్యక్రమాలను నిర్వహించడంతో ద్వారా, ఇది విజయంవంతంగా సాగింది.

ఇందులో:




- శతాబ్ది కేక్ కటింగ్: మంత్రి శిరీష, తదితర మహిళా సభ్యులు
- మ్యూజికల్ చైర్స్
- వ్యక్తిగత మరియు సమూహ డ్యాన్సింగ్
- రాంప్ వాక్

ఎ.ఎం.ఎస్.రావు, వెంకటరమణ పట్నాయక్ తదితరులు మాట్లాడిన ఒక సంక్షిప్త సెమినార్ కూడా జరిగింది, భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు.

చాలా కాలం తర్వాత ఇలాంటి కార్యక్రమం జరగడం గమనించదగ్గ విషయం. 1970, 80లలో ఇలాంటి కార్యక్రమాలు సర్వసాధారణమని కొందరు పెద్దలు గుర్తుచేసుకున్నారు. అప్పటి నుండి ఇటువంటి కార్యక్రమాలు బహుశా నిర్వహించలేదు.

ఈ కార్యక్రమానికి వేదిక అయిన రైల్వే పార్కు, స్థానిక టిఎంసి ఎమ్మెల్యే ప్రదీప్ సర్కార్, కౌన్సిలర్ రమణగార్ల సహకారంతో పొందగలగడమైంది. వీరు ఈ ప్రాంతంలో తెలుగు కమ్యూనిటీకి ఎంతో సేవ చేయుటకు ప్రసిద్ధులు. నిజానికి తెలుగు భాషకు అధికార హోదా కల్పించేలా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నాల్లో వారే ముందుండి పోరాడారు.




























### పశ్చిమ బెంగాల్ లో తెలుగు భాషకు అధికార హోదా

ఖరగ్‌పూర్ నివాసితులలో ఎక్కువమంది తెలుగు మాట్లాడేవారు ఉన్నారు. దాంతో వారు తమ భాషను అధికారిక భాషగా గుర్తించాలని స్థానిక ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దాంతో ఆ ఎమ్మెల్యే ఈ అభ్యర్థనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవచ్చారు. తెలుగును అధికారిక భాషగా గుర్తించాలనే నిర్ణయానికి సంబంధించి విద్యాశాఖ మంత్రి పార్థ ఛటర్జీ మాట్లాడుతూ.. ఖరగ్‌పూర్ నివాసితుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలుగు భాష మాట్లాడేవారిని మైనారిటీలుగా గుర్తింపు పొందుతారని. ఈ నిర్ణయంతో ఖరగ్‌పూర్‌లో సంతోషకరమైన వాతావరణం ఏర్పడిందని ఆయన అన్నారు.

మమతా కీలక నిర్ణయం.. తెలుగు భాషకు అధికార హోదా (india.com)

West Bengal shows 'Mamata' to Telugus (thehansindia.com)

# సౌభ్రాతృత్వ పుట — శిష్టకరణ సంక్షేమ సంఘం

## చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి: డి వి కృష్ణారావు డిమాండ్

వెనుకబడిన బీసీ వర్గాలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలని శిష్ఠ కరణ సమాజ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ డి వి కృష్ణా రావు బి.సి. కులాల జాతీయ అద్యక్షులు ఆర్.కృష్ణయ్య గారి పిలుపు మేరకు డిమాండ్ చేశారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శిష్టకరణ సామాజిక వర్గాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ చందానగర్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద. శిష్టకరణ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు నిరసన దీక్ష చేపట్టారు అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శిష్టకరణ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డీవీ కృష్ణారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల సౌకర్యం లో భాగంగా బీసీలకు అందిస్తున్న రిజర్వేషన్ శాతాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన తరగతుల వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా సామాజికంగా వెనుకబడిన శిష్టకరణ సామాజిక వర్గాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంక్షేమ సంఘం నాయకులు ఉరిటి, పార్వతీశ్వరరావు ,మోటూరి నారాయణరావు ,పార్ధసారథి, తిరుపతి రావు ,కొట్టక్కి వెంకటేశ్వర రావు జయశ్రీ,

బి టి రమేష్, ప్రకాష్ రావు, ప్రతాప్ రాజ్ , శంకర్ పట్నాయక్, ఢిల్లీ శంకర్ ల తో పాటు అనేకమంది బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ఓబీసీలో శిష్టకరణాలు: తన వంతు కృషికి డాక్టర్ కె.లక్ష్మణ్ భరోసా



సామాజికంగా వెనుకబడిన శిష్టకరణ కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని జాతీయ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే.లక్ష్మణ్ అన్నారు. శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ జాతీయ కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం హైదరాబాద్ అధ్యక్షులు డీ వీ కృష్ణారావుగారు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న శిష్టకరణాలకు కేంద్ర ప్రభుత్వం ఓబిసి ఇవ్వాలనే అంశాన్ని డాక్టర్ లక్ష్మణ్ గారితో చర్చించారు. అందుకు సానుకూలంగా స్పందించిన డాక్టర్ లక్ష్మణ్ త్వరలోనే శిష్టకరణ సామాజిక వర్గ ఓబీసీ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పార్లమెంట్ లో ఓబిసి బిల్లు ఆమోదం కోసం తన వంతు సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కమిటీ సభ్యులు శ్రీ డీవీ కృష్ణారావుగారి ఆధ్వర్యంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య గారిని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సీనియర్ సభ్యులు డాక్టర్ వళాభరణం కృష్ణమోహన్ గారిని కలిసి తమ వినతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి. విజయ్ కుమార్, అడిషనల్ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణ రావు, డొంకాడ అనంత ప్రసాద్, కోశాధికారి ఉరిటి పార్వతీశ్వరరావు, సి హెచ్ దుర్గా ప్రసాద్,మహిళా విభాగం కార్యదర్శి అరసాడ సత్యలక్ష్మీ, పార్ధసారధి, పట్నాయకుని సూర్య ప్రకాశరావు,కొట్టక్కి వెంకటేశ్వరావు టీ. ప్రతాప్ రాజ్, రబి కుమార్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు

*Advertisement*



# సౌభ్రాతృత్వ పుట — ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతూ ...

ఐ.పి.ఎస్.కె.ఎ నిర్వహిస్తున్న రంగుల ఆన్ లైన్ ఈవెంట్ల పరంపరను కొనసాగిస్తూ, వివిధ దేశ రాష్ట్రాల ప్రవసాంధ్ర సిస్టాకరణాలు పాల్గొన్న మరో మూడు విశేష వర్చువల్ సమావేశాలు జరిగాయి.

**శిష్ట మేధ (Nov 8, 2020)**

అత్యంత విజయవంతమైన రాగ/నాట్య తరంగిని కార్యక్రమాల తరువాత, తదుపరి ప్రత్యేక కార్యక్రమం శిష్టకరణాలు ప్రసిద్ధి చెందిన పరిజ్ఞానం మరియు మేధస్సుకు సంబంధించిన శిష్ట మేధ క్విజ్ కార్యక్రమం. ఇది రెండు విభిన్న గ్రూపుల కొరకు నిర్వహించబడింది: జూనియర్ లు (15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు) మరియు సీనియర్ లు (15 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ)

అనంతరం క్విజ్ లో ప్రతిభ కనబరిచిన వారిని ప్రశంసిస్తూ డిజిటల్ సర్టిఫికెట్లు అందజేశారు.




**తమసోమా జ్యోతిర్గమయ (Nov 21, 2020)**

తమదైన శైలిలో దీపావళి పండుగ జరుపుతూ, భారతదేశం మరియు విదేశాల్లో ని శిష్టకరణలతో ఆన్ లైన్ దీవాలి మిలన్, ఆదివారం 21 నవంబర్, 2020 నాడు ఎఐపిఎస్ కెఎ వారు నిర్వహించారు.


ఈ సందర్భంగా రంగోలి, లక్ష్మీ పూజ, బొమ్మల కొలువు మరియు పిండివంటల వంటి దీపావళి పండుగకు సంబంధించిన అన్ని అంశాలను ఈ కార్యక్రమంలో పొందుపరచారు. ఈ అంశాలకు సంబంధించిన వీడియోలు అన్ని ప్రాంతాల నుంచి పంచుకొన్నారు.




**మన నోములు – మన వ్రతాలు (Dec 6, 2020)**

2020 లో చివరి మైలురాయి ఈవెంట్లో మన వివిధ ఆచారాలపై అనుభజ్ఞులైన పెద్దలు మాట్లాడారు. నేటి తరం లాంఛనప్రాయంగా నిర్వహించే ఈ ఆచారాల గురించి, ముఖ్యంగా యువతరం సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలుసుకునేలా చేశారు.

ఎ ఐ పి ఎస్ కె ఎ అధ్యక్షులు శ్రీ బి.రమేష్ పట్నాయక్ దీపం వెలిగించడం ద్వారా ప్రారంభమైన కార్యక్రమం, హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీమతి



ఎన్.భాను ప్రియ ప్రార్థనా గీతం మరియు ముఖ్య అతిథి శ్రీమతి పార్వతి పట్నాయక్ ప్రసంగాలతో ఈ కార్యక్రమం ముందుకు సాగింది. శ్రీమతి జగదీశ్వరి, శ్రీమతి పద్మజ మరియు శ్రీమతి స్వజన్య లు నోములు మరియు వ్రతాల యొక్క ఔచిత్యాన్ని వివరించారు. ఏ ఐ పీ ఎస్ కే ఎ మహిళల యొక్క రికార్డ్ చేయబడ్డ వీడియోలతో, సంవత్సరంలో ప్రతి క్రతువు మరియు పండుగలను నిర్వహించడం వెనక సరైన ప్రక్రియ మరియు అర్థాన్ని ప్రేక్షకులకు వివరించారు. ఈ కార్యక్రమం హైలైట్ 92 సంవత్సరాల శ్రీమతి నాగుమంత్రి శశి పెద్దమ్మ పాడిన పాట.

*ఏ ఐ పీ ఎస్ కే ఎ నుంచి మరిన్ని అప్ డేట్ ల కొరకు, దయచేసి వారి ఫేస్ బుక్ గ్రూపులో చేరండి:*

[AIPSKA Patnaiks Raipur | Facebook]

## "శిష్ట వెలుగు" విడుదల

తేదీ జనవరి 1, 2020 న, "శిష్ట వెలుగు" వార్తాలేఖ తొలి సంచికను ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ వారు విడుదల చేసారు.


SISTA VELUGU
"The Voice of Sistakaranams"
Inaugural Quarterly Bilingual Newsletter of All India Pravasandhra Sista Karana Association
Vol. No.1 | 1st January 2021 | Issue No. 1 | October-December-2020
In house circulation within Sistakaranam Community Only
Our Vision 2025
Our Mission
Dr. G. S. Patnaik, Chief Patron AIPSKA
Shri B Ramesh C Patnaik, President -AIPSKA
Sista Velugu News Letter Launch Ceremony
Know your Chief Guest...!
"If you Light a Lamp for someone else, it will also lighten your path"

వాణిజ్య ప్రకటన





*కుటస్థ యోగాలయ శ్రీ శేఖరమంత్రి కోదండ స్వరూప్ గారి శ్రీమతి శశి వదన గారు నిర్వహిస్తున్నారు.*

# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు




## భాషాభివృద్ధి కి అంకురార్పణ చేయాలని సంకల్పం తో


ప్రపంచాన్నే గడ గడ లాడిస్తూ కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో బంధుజనులందరు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని, ఇంటిపట్టునే గృహనిర్బంధంలో ఉండాల్సిన సమయంలో,ఒకరినొకరు పలకరించే స్థాయి లేక,ఎవరెవరు ఎలావున్నారో అనే ఆందోళనలుతో మానసికవత్తిడి ప్రచారసాధనములు, అంతర్జాలంలో సెల్ ఫోన్ సంభాషణలు తప్పవేరే గతిలేని సందర్భంలో.. మానసిక ఉల్లాసంకోసం... బాధలు మరవడంకోసం.. "కలం స్నేహితులు" అనే వాట్సాప్ అంతర్జాల గ్రూప్ ని శ్రీ బలివాడ సత్యారావు వ్యవస్థాపకులు గా తేదీ 07.04.2020 నాడు అంకురార్పణ చేసి ఉపాధ్యాయులను, సాహితీవేత్తలను, విశ్రాంత ఉపాధ్యాయలను ఒక తాటి పైకి తెచ్చి భాషాభివృద్ధి కి అంకురార్పణ చేయాలని సంకల్పం తో ఉత్సాహం గా పాల్గొన్న ప్రతి ఒక్కరూ పాల్గొనేటట్లు సందాకర్త దర్శకత్వం బాధ్యతలు నిర్వర్తించిన శ్రీ Dr డబ్బీరు గోవిందరావు మాస్టర్ గారి కృషి అనిర్వచనీయం.. శ్రీకరకవలస గౌరిప్రసాద్ రావు, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ శేఖరమంత్రి ప్రభాకరరావు, శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీ కుప్పిలి భీమేశ్వరరావు గార్లు.. అడ్మిన్ బృందంగా ఉంటూ.... ఎన్నో వినూత్న కార్యక్రమాలు విభిన్న రీతులలో అంతర్జాలంలో చేస్తూ.. గురువులు, పెద్దలు, కవిశ్రేష్ఠులు కలియకతో, ఈ అంతర్జాల గ్రూప్ ని, రాష్ట్ర, అంతరాష్ట్ర,దేశ, విదేశాల్లో ఉన్నటువంటి 255 మంది సభ్యుల కూడికతో ఎన్నో కవిసమ్మేళనములు, శతాధిక కవిసమ్మేళనములు, చిత్ర కవితలు, కళా కదంబ కార్యక్రమాలు, చిత్రలేఖనము, పద్యమంజరి, మిమిక్రి, మెజిషియన్ ప్రోగ్రామ్, పాటల పల్లకి, సందర్భకవితలు, శతాక్షరి కవితలు, బాలల కార్యక్రమాలు, శిల్పకళా చాతుర్యం విషయాలు. అందరిని ఇలా ఒకే వేదికపైకి తెచ్చి కార్యక్రంమాలు చేస్తూ.. శభాష్ అనిపించుకుంటున్న ఈ అంతర్జాల గ్రూప్ "కలం స్నేహితులు".



శ్రీ బలివాడ సత్యా రావు


శ్రీ కరకవలస గౌరీప్రసాద్


శ్రీ డబ్బీరు గోవిందరావు


శ్రీ శేఖరమంత్రి ప్రభాకరరావు


శ్రీ బలివాడ హరిబాబు


శ్రీ సదాశివుని లక్ష్మణరావు


శ్రీ కుప్పిలి భీమేశ్వరరావు

ఇప్పటి వరకు

24 కవిసమ్మేళనములు

3 శతాధిక కవిసమ్మేళనం లు,

4 కదంబ కార్యక్రమాలు,

2 పాటల పల్లకి కార్యక్రమలు,

1 శతాక్షరి కవిసమ్మేళనం (నూతన ప్రక్రియ)

1 పద్య మంజరి కార్యక్రమము

చిన్నారుల కోసం 1 కార్యక్రమము ..

పై కార్యక్రమాలన్నియు Dr డబ్బీరు గోవిందరావు మాస్టర్ గారి ఆధ్వర్యంలో జరిపినవి..

అలాగే...

14 చిత్రకవితలు కార్యక్రమాలు జరిగాయి

చిత్రకవిత నిర్వాహకునిగా శ్రీ కరకవలస గౌరిప్రసాదరావు ఆధ్వర్యములో జరిగినది.

2 సందర్భకవితలు కార్యక్రమము. శ్రీ కుప్పిలి. భీమేశ్వరరావుగారి ఆధ్వర్యములో జరిగాయి.

250 ప్రభా కిరణాలు శ్రీ శేఖరమంత్రి ప్రభాకరరావు గారు రాశారు.

నిత్య వ్యాసాలుతో శ్రీ బలివాడ హరిబాబు గారు ప్రతిదినము... కొన్ని ప్రత్యేక కవితలు..

PDF రూపంలో కవులు రాసినవి శ్రీ సదా శివుని లక్ష్మణరావు గారు అందించారు

ప్రముఖులు, కవిశ్రేష్ఠులు, మంచి మంచి విషయ విశ్లేషణలతో.. అభ్యాసకులకు నేర్చుకునే విధంగా, రాబోయే తరంలో కవులుగా తీర్చిదిద్దే ప్రయత్నంలో, "తెలుగును వెలుగై" ప్రకాశింపచేద్దాం, అనే దృక్పధంతో అన్ని కార్యక్రామాలు జయప్రదంగా "కలం స్నేహితుల" గ్రూప్ ద్వారా చేస్తూ.... అందరి మన్ననలు పొంది శహబాస్ అనిపించుకునే స్థాయిలో గ్రూప్లో కార్యక్రమాలు నెల..నెలా జరిగినవి వివరణతో, ఒక పుస్తక రూపేనా, వెలువరించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి..

ఒక నిర్దష్ట మైన పద్ధతి లో ,సభ్యులు సహకారములతో గురువుల,.పెద్దలు , కవిశ్రేష్ఠులు ఆశీస్సులతో ఇంకా ఎత్తుకు ఎదగాలనికోరుకుంటూ..అందరికి వందనాలు తెలియచేస్తూ....

మీ శ్రేయోభిలాషి

అడ్మిన్స్ బృందం

## శ్రీ బలివాడ సత్యా రావుకు ఘనసత్కారం



శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయం లో నిర్వహించిన బాల రంజని ఆంధ్రప్రదేశ్ వారు రాష్ట్రస్థాయి బాలల పోటీలు విజేతలు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో బాలల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నటువంటి పెద్దలను బాల సేవకులు పేరుతో సత్కరించడం జరిగినది. ఇందులో భాగంగా కలం స్నేహితుల గ్రూప్ ద్వారా పలువురికి సేవలందిస్తున్న గ్రూప్ అధ్యక్షులు బలివాడ సత్యారావు గారిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమం ముఖ్య అతిథి అయినా డైట్ ప్రిన్సిపాల్ గౌ తిరుమల చైతన్య గారు విశ్రాంత డీఈవో బలివాడ మల్లేశ్వర రావు గారు బాల రంజని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మణి పాత్రుని నాగేశ్వరరావు గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డబ్బీరు గోవింద రావు గారు విశాఖపట్నం బాల రంజని అధ్యక్షులు, విశాఖ శిష్టకరణ సేవా సంఘం సంయుక్త కార్యదర్శి పొట్నూరు సింహాచలం గారు విజయనగరం బాల రంజని అధ్యక్షులు సముద్ర గురు ప్రసాద్ గారు రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీ కనక రాజు గార్లు ఘనంగా సన్మానించారు రాబోయే రోజుల్లో బాల రంజని ద్వారా బాలలకు తమ వంతు సహకారాన్ని అందించాలని వారు కోరారు.. ఈ కార్యక్రమం లో ఘనంగా సత్కరించిన సత్యా రావు గారికి హృదయ పూర్వక అభినందనలు.

- సేకరణ: జె వి చంద్రబాబు

# సౌభ్రాతృత్వ పుట — బిజినెస్ మాన్



## బహుముఖ ప్రజ్ఞాశాలి, పారిశ్రామికవేత్త

లేఖ ఆనందాశ్చర్యాలతో ఈ మధ్య “సండే టైమ్స్” లో మన సంఘానికి చెందిన వ్యాపారవేత్త ప్రత్యేక కథనాన్ని చూసింది. మనలో విజయవంతమైన వ్యవస్థాపకుడికి మరో ఉదాహరణ డాక్టర్ ఆర్.వి. రమణ మూర్తి, కన్స్ట్రక్షన్స్, రియల్ ఎస్టేట్స్, ఫైనాన్స్, మైనింగ్, ఫిల్మ్ ఇండస్ట్రీ, మరియు ఫుడ్ ప్రొడక్ట్స్ వంటి వివిధ పరిశ్రమలలోని సంస్థల సమూహానికి నాయకత్వం వహిస్తున్నారు.

ఈయన బిజినెస్, లా, కామర్స్ మరియు జర్నలిజంలో మాస్టర్స్ డిగ్రీలను కలిగి ఉన్నారు. ఓపెన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఫర్ కాంప్లిమెంటరీ మెడిసిన్స్, కొలంబో, శ్రీలంక, ద్వారా డాక్టర్స్ ఆఫ్ ఆనర్స్ (బిజినెస్ మేనేజ్ మెంట్) తో గౌరవించబడ్డారు కూడా. "భారత్ గౌరవ్ అవార్డు", "పారిశ్రామిక అభివృద్ధికి భారత నాయకత్వ పురస్కారం" మరియు "మేధోవికాసానికి అంతర్జాతీయ హోదా పురస్కారం" వంటి అనేక అవార్డులు వీరికి లభించాయి.

ఈయన నేతృత్వంలో ఉన్న ప్రముఖ సంస్థలు: భారత ప్రతిష్ఠాత్మక క్రిసిల్ రేటెడ్ కన్ స్ట్రక్షన్ కంపెనీల్లో ఒకటైన లక్ష్మీ నారాయణ కన్ స్ట్రక్షన్స్ కు, మరియు వసంత్ మోటార్స్ ఎక్స్ క్లూజివ్, ఒక ISO 9001 సర్టిఫైడ్ లగ్జరీ మల్టీ బ్రాండెడ్ కారు సర్వీస్ సెంటర్ (వెబ్ సైట్: [vasant-motorsvizag.com](vasant-motorsvizag.com)).


SUNDAY TIMES OF INDIA

DECEMBER 27, 2020 | PAGES 20 | INCLUDING VIZAG TIMES OF INDIA

VIZAG IS TALKING ABOUT

### A trailblazing tale of a multifaceted entrepreneur from Vizag

Ramana with his employees at the Vasant Motor Exclusive (VME)

I OPENED THE AUTOMOBILE COMPANY WITH THE AIM OF PROVIDING QUALITY PRODUCTS TO THE CUSTOMERS IN VIZAG WHERE ALL THE AUTO PARTS ARE SOURCED FROM DUBAI AND GERMAN COMPANIES

— Dr RV Ramana Murthy

Ramana receiving doctor of honours (Business Management) at the World Congress IM Summit in Colombo in Sri Lanka in 2013

## ఫోర్బ్స్ జాబితాలో పవన్ అల్లెన

లేఖ ప్రారంభ సంచికలో ఫీచర్ చేయబడిన పవన్ అల్లెన, గ్రేట్ మేనేజర్ ఇనిస్టిట్యూట్ వారు ఫోర్బ్స్ ఇండియా కొరకు నిర్వహించిన అధ్యయనంలో "భారతదేశపు 100 మంది గ్రేట్ పీపుల్ మేనేజర్స్ 2020"లో ఒకరుగా గుర్తించబడ్డారు.

ఒక కఠినమైన ప్రక్రియను అనుసరించి నిర్వహించబడిన ఈ అధ్యయనం, సమర్థవంతమైన నిర్వహణ నైపుణ్యాలు ఉన్న వ్యక్తులను మరియు సంస్థలను గుర్తిస్తుంది. ముఖ్యంగా ప్రస్తుత వాతావరణంలో, కార్యాలయ వ్యవస్థలలో సమూలమైన మార్పులను మరియు వర్చువల్ వర్క్ సైట్ లను నడిపే కొత్త ప్రయోగాలని ఈ అధ్యయనం పరిగణ లోకి తీసుకుంది.

పవన్ గురుంచి మరిన్ని వివరాలు ఇక్కడ: [India's 100 Great People Managers 2020 : Lists : Forbes India Magazine](India's 100 Great People Managers 2020 : Lists : Forbes India Magazine)





## యూట్యూబ్ లో అనుతమ్ ఇంటీరియర్స్

తమ సంస్థ యూట్యూబ్ ఛానెల్ ను ప్రారంభిస్తున్నట్లు అనుతమ్ ఇంటీరియర్స్ వ్యవస్థాపకుడు శ్రీ విజయ్ శంకర్ ప్రకటించారు. “నాకున్న అనుభవాలన్నీ మీతో షేర్ చేసుకోవాలని ఈ ఛానల్ స్టార్ట్ చేయడం జరిగింది” అని ఆయన అన్నారు.

రాబోయే రోజుల్లో, ఈ ఛానల్ లో ఇంటీరియర్ డిజైనర్ల యొక్క అవసరం, ఫాల్స్ సీలింగ్స్, వార్డ్ రోబ్ లు, పెయింటింగ్ లు, మార్కెట్ లో వస్తున్న వివిధ రకాల మెటీరియల్స్ వంటి వివిధ టాపిక్ లపై వీడియోలు విడుదల చేస్తారు. వీక్షకులు వీడియోల యొక్క వ్యాఖ్యల విభాగంలో ప్రశ్నలను పోస్ట్ చేయవచ్చు, వాటికి విజయ్ గారు స్వయంగా సమాధానం ఇస్తారు.

వారి ఛానెల్ కు ఇక్కడ సబ్ స్క్రైబ్ సభ్యత్వాన్ని పొందండి:
[https://www.youtube.com/channel/UCMd5DGSKesGduplTYpfOD2A](https://www.youtube.com/channel/UCMd5DGSKesGduplTYpfOD2A)

అనుతమ్ ఇంటీరియర్స్ వెబ్ సైట్: https://anuthaminteriors.in/



## ప్రతిభాస్థలి

# బొమ్మలు వేయడంలో, శిల్పాలను తయారు చేయడంలో అందెవేసిన చేయి



చిత్ర, శిల్ప కళల్లో కృషి చేస్తున్న రఘుపాత్రుని కృష్ణప్రసాద్ ఏప్రిల్ 9, 1976లో పెద్దపాడు, శ్రీకాకుళం జిల్లాలో జన్మించారు. తండ్రి పార్వతీశ్వరరావు డ్రాయింగ్ టీచర్ కావడంతో ఆయనే తనకి తొలి గురువు. చిత్రలేఖనంలో టీచర్ ట్రైనింగ్ కోర్సును కాకినాడలో పి. ఆర్. జి. బాయ్స్ హైస్కూల్ లో పూర్తి చేసారు. టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీవెంకటేశ్వర శిల్ప కళాశాల నుంచి వాస్తు, దేవాలయ నిర్మాణ కళలో నాలుగేళ్ల డిప్లొమా చేసారు.

ఆయనది బొమ్మలు వేయడంతోపాటు, శిల్పాలను తయారు చేయడంలోనూ అందెవేసిన చేయి. బంకమట్టి, సిమెంట్, రాతితో చక్కటి కళాఖండాలను తీర్చి దిద్దుతారు. కృష్ణప్రసాద్ చిత్రాలలో ఎక్కువగా సాంప్రదాయ ధోరణి కనిపిస్తుంది. చిత్రకారుడిగా, శిల్పకళాకారుడిగా కూడా కృషి చేస్తుండడం వల్ల తను ఆ కళలకు బాగా న్యాయం చేయగలనని భావిస్తారాయన.

దేవాలయాలకు శిల్పాలను, వాస్తు నిర్మాణాలను రూపొందిస్తూ పర్యవేక్షిస్తుంటారు. ప్రకృతి రమణీయతను, పల్లె అందాలను చక్కగా చిత్రీకరిస్తారు.































ఈ చిత్రం కే. శ్రీనివాస్ రావు, రిటైర్డ్ సీనియర్ గేజట్టెడ్ రైల్వే ఆఫీసర్, రాయపూర్ వారి మనవరాలు, 8వ తరగతి చదువుతున్న చిన్నారి నందిని వేసినది.

# భువన కరణం

## సాహిత్య సేవ ...... మూర్తి తో

సామాజిక స్పృహ అనేది నిజానికి ఒక దృగ్విషయం. నిషిని కొత్త పుంతలు తొక్కిస్తూ సరికొత్త బాటలో నడిపిస్తుంది. స్వీయానుభవంతో నిర్మోహ మాటంగా వ్యక్తీకరిస్తున్న ఒక నిరంతరా న్వేషిగా తనదైన ముద్ర ద్వారా సామాజిక స్పృహను రచన ద్వారా సమాజం పట్ల బాధ్యతాయుతమైన పౌరుడిగా సాహిత్యం ద్వారా కృషి చేస్తున్న పత్రిక సంపాదకులు. ప్రజల పక్షాన నిలిచి “కలం పట్టిన అతి సామాన్య వ్యక్తి" గా కనబడుతూనే అసాధ్య సమస్యలను సైతం తన మార్గాన్వేషణలో సుసాధ్యం చేస్తున్న సాహితీవరుడు.

### తెలుగు భారతి అధ్యక్షుడు మూర్తికి సహస్ర కవిమిత్ర బిరుదుకు ఎంపిక

**బొబ్బిలి, సెప్టెంబర్ 07 (త్రిశూల్ న్యూస్)** : విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలోని జగన్నాధపురం గామ వాసి హాస్య కవి. వికటకవి. తెలుగు భారతి అధ్యక్షుడు పక్కి రవి శేఖర సత్య నారాయణ మూర్తి కి హైదరాబాదు కు చెందిన తెలుగు కవితా వైభవం



వ్యవస్థాపకులు మేకా రవీంద్ర ఆధ్వర్యంలో సహస్ర కవితా సమ్మేళనంలో వంద కవితల పోటీలో ఎంపిక చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికయిన వాళ్లు మొత్తంగా 5 గురు ఎంపికయ్యారు అందులో విజయనగరం విశాఖపట్నం ముంబయి మెదక్ రంగారెడ్డి జిల్లాల కవులు ఎంపికైనట్లు మేక రవీంద్ర తెలిపారు. 1) పక్కి రవి శేఖర్ సత్యనారాయణ మూర్తి (విజయనగరం ). 2) అనిత ఫిరంగి (ముంబయి). 3) గొట్టిముక్కల మురళీ ప్రసాద్( విశాఖపట్నం). 4) ఎండి ఇక్బాల్ (మెదక్ ). 5) వేమూరి కమలాకర్ సుజాత (రంగారెడ్డి ) కు సహస్ర కవిమిత్ర బిరుదు సెప్టెంబర్ 14 న ప్రధానం చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బిరుదును ప్రధానం చేసినందుకు అందుకుగాను ఐదుగురు కృతజ్ఞతలు తెలిపారు

మానవత్వము విలువలు, సంస్కారం పతన మౌతున్న తరుణంలో ఆస్తికులైనా నాస్తికులైన పరస్పరం గౌరవించుకుంటూ కనీసం మనుషులుగానైన వుండగలగాలని పరితపిస్తూనే బాధ్యతాయుత వ్యక్తి. బలహీనతలను , అమాయకత్వాన్ని అజ్ఞానాన్ని ఆసరా చేసుకునే దోపిడియిజంలో- దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలనే చైతన్య స్ఫూర్తి తో- గుండెల్లో ధైర్యాన్ని పోరాట పటిమ నుండి అక్షరాలుగా జాలువారు సమరశంఖం పూరించారు.

వ్యక్తి జీవితానికి గమ్యం అవసరం అంటూ అక్షరాలను కవిత్వంలా మార్చు ప్రజల మధ్య నిలిచి "పహారా" కాస్తారు . బహుజన దృక్కోణంతో భాష పరంగాను, ప్రస్తుత కాలంలో తెలుగు భారతి సాహిత్య సేవల సంస్థ పెట్టడం జరిగింది. సామాజిక సేవతో పాటు సాహిత్య సేవలో ముందుంటున్నారు. తెలుగు భారతి సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకులు పి.ఆర్ఎస్ ఎన్ మూర్తి ప్రజా సేవలో మనం, ద్వారా సామాజిక సేవ చేస్తున్నప్పటికీ వ్యాపార దృక్పథంతో ఆలోచించకుండా సేవాభావం సాహిత్య సేవ కోణంతో అనేక కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలుస్తున్నారు. పలు పత్రికల్లో సంపాదకులుగా పనిచేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన మూర్తి, విజయ నగరం జిల్లా,బొబ్బిలి మండలంలోని జగన్నాధపురం స్వగ్రామం. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలో చదువుకొని ఆరు ఏడు తరగతుల బ్రాంచ్ స్కూల్లో చదువుతూ ఎనిమిది తొమ్మిది పది తరగతులు సంస్థాన హై స్కూల్లో చదివి రాజాం కాలేజీలో ఇంటర్మీడియట్ డిగ్రీ పూర్తి చేశారు.

వెంటనే జర్నలిస్టులు అవ్వాలని కోరిక తో 1994 లో ముందుగా లో పేపర్ బాయ్ గా చేరి విశాఖ సమాచారం, ఆదిత్య దినపత్రిక, ఐ న్యూస్, న్యూస్ పేజ్, అభిప్రాయమాలిక, బొబ్బిలి సామ్రాజ్యం, జన దీపిక, తెలుగు భారతి పలు దినపత్రికల్లో అసోసియేట్ ఎడిటర్ గా పనిచేస్తూ ఉండడం విశేషం.

పలుమండలాల్లో విద్యార్థుల కోసం సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల విద్యాభ్యాసం కోసం తోడ్పాటును అందించారు. ఇంకోవైపు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుతున్నారు. పేద విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పుస్తకాలు, పెన్నులు - కుల, మతాలకు అతీతంగా అందజేస్తున్నారు.

సాహిత్య సేవలు చేస్తూ తెలుగు భారతి అధ్యక్షునిగా, హాస్య కవిగా, వికటకవిగా, సహస్ర కవి, సేవారత్న బిరుదులు పొంది ఉత్తర అమెరికా తెలుగు సంఘం నుండి ప్రశంసలు పొంది ఆంధ్ర తెలంగాణ ఒరిస్సా రాయ్పూర్ రాష్ట్రాలనుండి 101 ప్రశంసలు పత్రాలు పొందిన ఘనత ఆయనకే దక్కింది .

సంకలనం చేసిన కవితలు అడివి బాపిరాజు, దీపారాధన, తెలుగు భారతి, ముగ్గుల పోటీలు సంకలనాలు. కవులు రాసిన కవితలు గానీ, కథలుగాని ఎలెక్ట్రానిక్ బుక్ లు గాని, అభిప్రాయమాలిక, జనదీపికలో ప్రతీ వారం వారం వేస్తూ, ఎన్నో సాహిత్యసేవలు, గ్రూపులు పేపర్లో వేస్తూ అందరి మన్ననలను పొందిన సాహిత్య పిపాసి మూర్తి.

తెలుగు భారతి- సాహిత్య సేవా సంస్థ, కలం స్నేహితులు, లేఖ, ప్రవాస ఆంధ్ర శిష్టకరణ సమితి, అక్షర కౌముది, ఐక్యవేదిక, సాహితి చైతన్య కిరణాలు తదితర గ్రూపుల సమ్మేళనాల్లో పాల్గొంటూ, నేనున్నానంటూ ముందుకొస్తున్నారు తెలుగుభారతి సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు పిఆర్ఎస్ ఎస్ ఎన్ మూర్తి.

### హాస్య కవితల పోటీల్లో రవిశేఖర్ సత్య నారాయణమూర్తికి బిరుదు

**విజయనగరం, వార్తావళి, ఆగస్టు 10 :** బొబ్బిలి మండలం జగన్నాథపురంనకు చెందిన తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఏపీ ఉపాధ్యక్షులు సాహితీ కిరణాలు ప్రధాన కార్యదర్శి రవిశేఖర్ సత్య నారాయణ మూర్తికి మహానటి సావిత్రి నాటక కళాపరిషత్ నిర్వహించిన హాస్య కవితల పోటీల్లో



ప్రతిభను కనబర్చినందుకుగాను హాస్య కవి బిరుదు ఇవ్వడం జరిగిందని భరద్వాజ రావినూతల సావిత్రి కళాపరిషత్ వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. హాస్య కవి బిరుదు వచ్చినందుకు గాను సంస్థ ప్రతినిధులు అభినందించారు. అలాగే తోటి కవులు భోగెల ఉమామహేశ్వరరావు ఉమా కవి ,రాజాం రచయితల సంఘం సభ్యులు కుదమల తిరుమలరావు,డాక్టర్ మురహర ఉమా గాంధీ ,శ్రీరంగం సత్యనారాయణ, నేషనలిస్టు వడ్డాది రవికాంత్ శర్మ ,కలాం స్నేహితుల గ్రూపు అధినేత డబ్బీరు గోవిందరావు ,బలివాడ సత్యారావు ,రచనా సమైక్య సంఘం అధ్యక్షులు మింది విజయమోహన్ ,అక్షర కౌముది ప్రధాన కార్యదర్శి మూర్తి శ్రీదేవి ,లక్ష్య సాధన ఫౌండేషన్ అధిపతి బడే సాబ్,తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షులు రావుల రాజేశం, కామిడీ సతీశ్ ,వనమిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కె కృష్ణదాసు లోక్‌సత్తా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆకుల దామోదర్ రావు ,స్నేహచెట్కుత్ర ఫౌండేషన్ అధ్యక్షులు మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు, సాహితీ ఫౌండేషన్ అధ్యక్షులు మరిశర్ల రామారావునాయుడు, కారుణ్య ఫౌండేషన్ అధ్యక్షులు జెసి రాజు,బిజెపి అధ్యక్షుడు పుల్లెల శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

### తెలుగు భారతిసాహిత్య సేవకు నేటికి వందరోజులు

**హైదరాబాద్, డిసెంబర్ 01 (త్రిశూల్ న్యూస్) :** చరిత్రకు, సంస్కృతికి వారధి సాహిత్యం. జాతి ఔన్నత్యానికి కీర్తి పతాక సాహిత్యం. గతాన్ని గుర్తు చేసి, వర్తమానాన్ని హెచ్చరించి, భవిష్యత్తును ఊహించి, దేశ సంక్షేమం కొరకు కలం కదిలించి కవిత్వం కురిపిస్తున్నారు కవులు. అనాది నుండి నేటి వరకు ఎందరో కవులు సమాజంలోని చెడును తుంచి మంచిని పెంచాలని, నానాటికి తరిగిపోతున్న నైతిక విలువలను పెంపొందించాలని, ప్రపంచములో కీర్తి పతాకను ఎగురవేసిన మన జాతిని ఎల్లప్పుడూ అగ్రస్థాయిలో ఉంచేందుకు క్షణ క్షణం జనాన్ని చైతన్యం చేసేందుకు ప్రతి కాలంలో సాహితీవేత్తలు, కవులు పరితపిస్తూనే ఉన్నారు. అంతేగాక పరభాషా మోజులో మాతృభాష అయిన తెలుగుభాషను నిర్లక్ష్యం చేస్తూన్న ఆధునిక కాలంలో తెలుగుభాషా విశిష్టతను, తెలుగుభాష ఆవశ్యకతను చాటిచెబుతూ, తెలుగు వెలుగులతో మన భారతదేశములో సంస్కృతి సౌరభాలను వెదజల్లుటకు ఎందరో సాహితి పోషకులు కృషి చేస్తూనే ఉన్నారు. వీరి ప్రోత్సాహముతో ఎన్నో సంస్థల ద్వారా ఎందరో భాషాభిమానులు, కవులు తమ వంతుగా ప్రయత్నించటం హర్షణీయం. ఈ క్రమంలో తెలుగుభాషాభిమానంతో ఎన్నో సంస్థలకు పురుడు పోసి, ఎంతోమంది రచయితల సమక్షంలో వివిధ వస్తువులను పెట్టి అన్న ప్రాసన గావించి, ఆ సంస్థలకు పుట్టినరోజులు జరిపించి, సమాజ హితం కొరకు సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్న యువ సాహితి పోషకులు కళారత్న పొట్లూరి హరికృష్ణ గారి ప్రోత్సాహంతో పక్కి రవిశేఖర సత్యనారాయణ మూర్తి గారిచే పురుడు పోసుకున్న సాహితి సంస్థ “తెలుగుభారతి సాహిత్య సంస్థ” తెలుగు కొరకు తెలుగు పేరుతో తెలుగు దేశంలో తెలుగుబిడ్డతో రూపుదిద్దుకున్న ఈ సంస్థ శిశువుగా ఉన్నప్పుడే బహుజనాదరణ పొందుతుంది అని చెప్పడానికి చక్కని తార్కాణం అంతర్జాలంలో 6 గంటల సేపు నిర్విరామంగా నిర్వహించిన కార్యక్రమంలో దాదాపు 15 0మందికి పైగా పాల్గొనడమే కాక ప్రతిరోజూ కవితలు రాయించడం ప్రతి వారం వారం కవితలు పెట్టడం కవిసమ్మేళనం పెట్టడం వారిని ప్రోత్సహించి పేపర్లో వేసి నలుమూలల తెలుగుభాష



వెలుగులు ప్రపంచం నలుమూలలకు విస్తరించి ఉంది.నేడు రాత్రి ఆరు గంటల నుండి పద కొండు గంటల వరకు సుమారుగా 225 ఇరవై ఐదుమంది. కవితలు కవులు తమ కవితా రూపంలో వెల్లడించారు. అలాగే ఈ కవితలు రాసిన వారిలో పది మందికి ప్రోత్సాహక బహు మతులు ఉంటాయని తెలిపారు.

# లేఖకు ప్రతిస్పందన

+91 92462 42492 ~Jeevan
Naresh TSSKA
లేఖ 03-Dec-2020.pdf • 22 pages
A very well brought out News letter in magazine format👍 Best wishes to the whole team💐 20:44

+91 93951 10650 ~Murlee Rj
Naresh TSSKA
లేఖ 03-Dec-2020.pdf • 22 pages
Very great...congratulations to all of us 20:58



+91 99492 46902 ~Roja
Ravi Karakavalsa
లేఖ 03-Dec-2020.pdf • 22 pages
Congratulations and best wishes on this great occasion of SISTY KARNAM LEKHA AVISKARANA💐💐💐 21:11

+91 79894 28906 ~Ananth
Congratulations 😁😁😁👍 21:13

Maheshwar Laxmanmantri
Naresh TSSKA
Lekha 03-Dec-2020.pdf • 22 pages
Congratulations to the all team members thanks Iam glad to inform you that this kind of program must and should be in progress. 21:17

+91 98485 71757 ~Nagesh Patnaik Hyderabad
Congratulations on launching the e mailer. Nagesh Patnaik, MEHDIPATNAM,Hyderabad 21:22

+91 98490 14434 ~Harini😃
Naresh TSSKA
లేఖ 03-Dec-2020.pdf • 22 pages
👍🤝 21:27

+91 93902 92548 ~Renuka
Naresh TSSKA
Releasing LEKHA.pdf • 2 pages
🙏🙏🙏👍👍👍 21:28

+91 94939 83541 ~VishnuPriya
🙏🙏🙏👏👏👏👌👌👍 22:06

+91 98660 61124 ~All Is Well
👍👍👍👍👍 22:10

Murali Behera SKIV
👌👌👍👍👍 22:13

+91 92468 26336 ~Dr B Malleshwar Rao
Naresh TSSKA
లేఖ 03-Dec-2020.pdf • 22 pages
Congratulations to all team members 22:18

+91 98665 21879 ~Kris
Naresh TSSKA
Lekha 03-Dec-2020.pdf • 22 pages
Congratulations to team ikyavedica- sista karanam- lekha👍👏 22:50

**శిష్టకరణం ఐక్య వేదిక**

+91 97014 48246 ~rajendrasekharpatnaik
This is the remarkable day for our great Sistakarnam community twds publishing of lekha👍🙏 22:59

+91 98496 99795 ~Dwarakanath Patnaik Karan
Congratulations on occasion of first version of lekha. 23:23

+91 85979 85638 ~Raj MV
Congratulations to all the team members and all the best 23:25

Gangadhar Kharagpur
Really the cherrish moment of Ikya Vedhika 👍 23:28

+91 79786 63501 ~Bhima Rao
Naresh TSSKA
లేఖ 03-Dec-2020.pdf • 22 pages
Excellent 00:53

+91 99894 74455 ~Srinivas M
Naresh TSSKA
Lekha 03-Dec-2020.pdf • 22 pages
Congratulations to all team members🌹 magazine format and topics are very good👏👏👏 07:52

+91 81064 06439 ~OM SAI SHARANAM
Ravi Karakavalsa
లేఖ 03-Dec-2020.pdf • 22 pages
Congratulations to all team members. Good start👏👏👏👏👏👌👌👌👌 08:22

+91 98481 55221 ~Keerthi Patnaik
*This message was deleted* 08:23

శిష్ట కరణం లేఖ ప్రచురణ మొదటి రోజే నా తండ్రి గారు చిత్రం తో నా సేవాకార్యక్రమాలు ప్రచురణ కావడం చాలా ఆనందంగా వుంది. శిష్ట కరణం లో ఎవరు ఏ స్థానం నాకు ఇచ్చారో తెలియదు కానీ లేఖలో ప్రధమ స్థానం లో నా సేవా కార్యక్రమాలు నా తండ్రి పేరు ప్రఖ్యాతులు రచించిన మంత్రి నరసింహారావు గారు నిజంగా ఉన్నతమైన మనసు కలవారు . ఈ అవకాశం మొదటి మహిళలం గా నాకు శ్రీమతి శ్ రాజ్యలక్ష్మి గారికి దక్కటం మా అదృష్టం. శిష్ట కరణం వున్నంతవరకూ ఈ గుర్తింపు చిరస్థాయిగా నిలుచుండి పోతుంది. లేఖ team చాలా గొప్ప ఆశయం . అందుకే ఎప్పుడూ పెధ్ధరికం తో మౌనంగా చూస్తూ వుండే గౌరవనీయులు పోలాకి అప్పారావు గారు లాంటి మంచి మనిషి మన్ననలు అందుకున్నారు.
ధన్యవాదాలు. ఈ పత్రిక దినదినాభివృధ్ధి గా అభివృధ్ధి చెందాలని ప్రచురణ మొదటి రోజే అర్థం అయింది నిస్వార్ధ సేవలకు గుర్తింపు ఈ పత్రిక అని తప్పకుండా మంచి అభివృధ్ధి లోకి రావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.🙏🌹🌹

కీర్తి పట్నాయక్. 08:27

+91 98480 36251 ~Arun Kumar
Naresh TSSKA
Lekha 03-Dec-2020.pdf • 22 pages
Great efforts made, please keep it up and continue the same. Congratulations to all team members. 08:56

Rama Goberu
👏👏👏 10:04

Nani
మా మనస్సు ఆనందంతో నిండిపోయింది అందరి దీవెనలతో పలుకులతో. అందరికి స్వచ్ఛమైన ధన్యవాదములు🙏 10:09

+91 98662 29005 ~Yellumahanthi Ashok Kumar
Naresh TSSKA
లేఖ 03-Dec-2020.pdf • 22 pages
Great work, congratulations Naresh garu and team 10:39

# లేఖకు ప్రతిస్పందన

Forwarded
మనం అందరం గర్వించే అందమైన లేఖ..... మన శిష్ట కరణం " ఈ లేఖ "

కులాభిమానంతో జన్మించి.... మన కులానికే వన్నె తెచ్చెనా " ఈ లేఖ "

శిష్ట కరణ గొప్ప తనాన్ని, ఔన్న త్యాన్ని జాతికి అందిస్తున్న లేఖ.... మన శిష్ట కరణ " ఈ లేఖ "

మారుతున్న కాలానికి,
నవజీవన చైతన్యానికి
తీర్చి దిద్దుతున్న లేఖ.... మన శిష్ట కరణ "ఈ లేఖ "

కులబంధువులను గుర్తించి
ప్రతిభకు పట్టం కట్టే లేఖ....మన శిష్ట కరణం "ఈ లేఖ "

ప్రాంతమేదైనా గాని,
సంప్రదాయం ఏదైనా గాని
అందరిని ఒకటి గా చేర్చు అబ్బుతమైన లేఖ.... మన శిష్ట కరణ "ఈ లేఖ "

మన అందరి ఆశీస్సులుతో కలకాలం వర్ధిల్లుతూ వుండే లేఖ..... మన శిష్టకరణ " ఈ లేఖ "
ప్రసాద్ కరక వలస
గాజువాక. 09:40

మన "లేఖ" ను ఆశీర్వదించిన పెద్దలకు,సహృదయ బంధువులకు,కలం స్నేహితులు అందరికి కృతజ్ఞతాభివందనములు...💐💐🙏అలాగే అడగగానే మన్నించి,తమ అమూల్య సమయం విచ్చేసి తొలిపలుకులు..తొలి ఆశీర్వచనాలు అందించిన **శ్రీ బలివాడ సత్యరావు గారి కి**,శ్రీ కరకవలస గౌరిప్రసాద్ గారికి,*శ్రీ డబ్బీరు గోవిందరావు గారికి "ఐక్య వేదిక"తరపున హృదయపూర్వక ధన్యవాదములు..chandrababu hyd .💐💐🙏 09:40

Forwarded
**శిష్టకరణం లేఖ** ..నిన్ననే 3-12-2020 నాడు ప్రధమసంచిక ఆవిష్కరించబడినది.
ఈ పత్రిక డిజిటల్ రూపంలో పిడియఫ్ లో వెలువడుతుంది.
1) ప్రతినెలా వెలువడుతుంది
2) తెలుగు, ఇంగ్లీషు రెండుభాషల్లో విడివిడిగా వెలువడుతుంది.
3) మొదటి సంచిక 22 పేజీలతో సర్వాంగసుందరంగా వెలువడింది.
4) ప్రస్తుతానికి ఈ పత్రిక పూర్తిగా ఉచితంగా అందజేయబడుతోంది..
5) మొదటిసంచికలో ప్రత్యేక అనుబంధంగా "1920 సంవత్సరంలో ప్రారంభించబడి ఈ సంవత్సరం శతాబ్ది ఉత్సవాలు (centenary celebrations ) జరుపుకుంటున్న **శిష్టకరణ అసోసియేషన్ - ఖరగ్ పూర్** " గురించి ప్రత్యేక కథనం ఉంది.
6) రెండు పిడియఫ్ లు విడివిడిగా పెట్టబడ్డాయి.ఇంగ్లీషు భాషా పత్రికను మీ ఇంట్లో యువతరం చేత చదివించండి..
ముఖ్యంగా "కీర్తికిరీటాలు" లో ఉన్నతశిఖరాలు సాధించిన శిష్టకరణాల యువత గురించి ప్రచురించారు. ఇది ఎంతో స్ఫూర్తిదాయకం. తప్పకచదవండి.
7) మీ యొక్క అభిప్రాయాలు,సూచనలు, ఆలోచనలు, సలహాలు, మీకు తెలిసిన మీ ప్రాంతంలోగల విజయాలుసాధించిన శిష్టకరణయువతీ యువకులగురించి మీరు ఈ సంపాదకబృందంలో ఎవరికైనా తెలియజేయండి..
నరహరినాథ్ ఎస్
9881403533
రవి కరకవలస
9652233372
నరసింహారావు యమ్
8712715448
నరేష్ డి
9640567625

**కలం స్నేహితులు**

**శిష్టకరణం లేఖ కు అభినందనలు..శుభాకాంక్షలు**

సదాశివుని లక్ష్మణరావు
వైజాగు
9247783307 18:18

శిష్టకరణం " లేఖ" పత్రిక వ్యవస్థాపక బృందానికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. పత్రిక అనతికాలం లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నాను. K. V. Ramana 💐 18:18

Forwarded
శిష్ట కరణ లేఖ... పుస్తకము ఒక మంచి ప్రయత్నం...
ఇందులో కొన్ని పొరపాట్లు సరి చేయాల్సి ఉంది.
ప్రధానంగా ఇంటి పేర్లు ఒకటికి రెండసార్లు పరిశీలించాలి.
నూతన కార్యవర్గం లో ఏరియా పేరు తప్పని సరిగా వుండాలి.
శీర్షిక లు పెట్టినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.
మొదటి పేజీ లుక్ మార్చాలి. లేఖకి సంబంధించి లోగో తయారు చేయాలి. మొదటి పేజీ లో మన బంధువులు నిర్వహించిన ప్రధాన ఫోటో పెట్టాలి.
3 వ పేజీ లో ఎడిటోరియల్ ఉండాలి. అందులో మన సంఘాలు చరిత్ర ఉండాలి.
2వ పేజీ లో ఎడిటోరియల్ బోర్డ్ పేర్లు ఉండాలి. ఏరియా కి ఒకరు పుస్తకానికి మెటీరియల్ పంపించెలా బాధ్యత అప్పగించాలి.
ప్రతి స్టోరీ కి కింద రాసిన వారి పేరు, ఫోన్ నంబర్ ఉండేలా చూడాలి.
నాలుగు పేజీలు మన బంధువులు నిర్వహించిన ఫోటో లు ఇవ్వాలి.
రమాకాంత్ వురిటి 18:18

Forwarded
**ఈ శిష్టకరణం లేఖ అనే డిజిటల్ పత్రిక నిన్న ను అనగా 03.12.2020న ఆవిష్కరించ బడింది మన కలంస్నేహితులు సభ్యులు అందరు ఈ పి డి యఫ్ ఓపెన్ చేసి చుడండి మన కలంస్నేహితులు గూర్చి ఆర్టికల్ వ్రాసారు నాకు సగౌరవంగా ఉంది మన కలం స్నేహితులు వ్యాప్తి ప్రపంచంమంతా మారుమ్రోగుతుంది విశ్వ వ్యాప్తంగా ఈ గ్రూప్ ఔన్నత్యం గూర్చి చర్చిస్తు వ్రాస్తున్నారు ఇంతకన్న గౌరవం ఇంకేం కావాలి గ్రూప్ సభ్యులు అందరికి మరొక్కసారి అభినందనలు** 🙏🙏🙏🙏🙏🌷🌷🌷

హరిబాబు బలివాడ అడ్మిన్ 👍👍👍👍👍👍👍👍👍👍

Forwarded
శిష్ట కరణం లేఖ ,
సర్వాంగ సుందరంగా ,
ఇరువది రెండు పుట లతో ,
ప్రచురణ జరగడం,
చాలా ఆనందదాయకమైన విషయం.
మన బంధువులు ,అధికముగా కేంద్రీకృత మైన ,
ఉత్తరాంధ్ర సమాచారము,
ప్రధానంగా ఇటీవల ఏపీ ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ పాలకవర్గ సభ్యులు జాబితా, సే వా కార్యక్రమాల్లో ప్రాచుర్యము పొందిన శ్రీమతి కీర్తి patnaik ప్ర స్థాపన , బాలు ల కీర్తి కిరీటాలు అల్లిన పవన్ ,(విజయనగరం ), ఉరిటీ రూప కాంత్, (రాజాం) ల ప్రతిభ .
శతాధిక కలం స్నేహితుల అంతర్జాతీయ కవి సమ్మేళనం. లు గురించి పొందుపరచడం.
చాలా ఆనందదాయకం..

Polaki Apparao, Ex-President, VZM (Dt), SKWA. 09:40

**వైజాగ్ శిష్టకరణం సేవా సంఘం**

Forwarded
ధన్యవాదాలు చాలా చక్కగా అందరి ప్రతిభను వివరించారు అందుకే మీ లాంటి పెద్దలు మాకు పట్టుగొమ్మలు. శిష్ట కరణం లేఖ ప్రచురణ మొదటి రోజే నా తండ్రి గారు చిత్రం తో నా సేవాకార్యక్రమాలు ప్రచురణ కావడం చాలా ఆనందంగా వుంది. శిష్ట కరణం లో ఎవరు ఏ స్థానం నాకు ఇచ్చారో తెలియదు కానీ లేఖలో ప్రధమ స్థానం లో నా సేవా కార్యక్రమాలు నా తండ్రి పేరు ప్రఖ్యాతులు రచించిన మంత్రి నరసింహారావు గారు నిజంగా ఉన్నతమైన మనసు కలవారు . ఈ అవకాశం మొదటి మహిళలం గా నాకు శ్రీమతి శ్ రాజ్యలక్ష్మి గారికి దక్కటం మా అదృష్టం. శిష్ట కరణం వున్నంతవరకూ ఈ గుర్తింపు చిరస్థాయిగా నిలుచుండి పోతుంది. లేఖ team చాలా గొప్ప ఆశయం . అందుకే ఎప్పుడూ పెద్దరికం తో మౌనంగా చూస్తూ వుండే గౌరవనీయులు పోలాకి అప్పారావు గారు లాంటి మంచి మనిషి మన్ననలు అందుకున్నారు.
కీర్తి పట్నాయక్. 09:40

Forwarded
శిష్టికరణ లేఖ ద్వారా మన విశాఖపట్నం శిష్టికరణ సంఘంలో చురుకుగా పనిచేస్తూ సంఘసేవే పరమావధిగా పనిచేస్తున్న శ్రీ బలివాడ హరిబాబు మరియు శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ గార్కి వారి చేస్తున్న సేవని గుర్తించిడం మా విశాఖ శిష్టికరణ కంచరపాలెం సంఘానికే ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నాం. అలాగే కలం స్నేహితులు గ్రూపు సబ్యులకు కూడా అభినందనలు. ఇలాగే మీరు మీమీ రంగాలద్వారా ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని దేవుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. మీ శ్రేయభిలాసి (భాసురి శ్రీనివాస్ రావు) 9100867857 09:40


**ఘనంగా శిష్టకరణంలేఖ డిజిటల్ మాస పత్రిక ప్రారంభసంచిక ఆవిష్కరణ.**

**హైద్రాబాద్ /జన దీపిక**

**పట్టణంలోని నూతనంగా ఆవిష్కరించబడిన శిష్టకరణం లేఖ డిజిటల్ మాస పత్రిక గురువారం రాత్రి ఏడు గంటల ముప్పై నిమిషాలకు ప్రారంభించబడింది. ఆన్ లైన్ సమావేశంలో ఐ యన్ టి యు సి నాయకులు మంత్రి రాజశేఖర్ లాంఛనంగా ప్రారంభించారు.**
**ఈ కార్యక్రమం సంపాదకవర్గం ఎస్ .నర హరినాథ్ .,కరకవలస రవి, ఎం నరసింహారావు ,జి నరేష్ ఆధ్వర్యంలో జరిగింది. శిష్టకరణం ప్రముఖులు అయ్యన్నమహంతి రామకృష్ణారావు తదితరులు హాజరయినారు.**
**ఈ పత్రిక ప్రతి నెలా ఇంగ్లీషు తెలుగు భాషల్లో విడివిడిగా వెలువడుతుందని తెలియబరిచారు. ప్రస్తుతానికి ఈ పత్రిక పిడియఫ్ రూపంలో ఉచితంగా అందజేయడం జరుగుతుందని.. ఈ పత్రిక ఆంధ్రా తెలంగాణ ఒడిశా మహారాష్ట్ర కర్నాటక కేరళ ఢిల్లీ తదితర ప్రాంతాల్లో ప్రారంభించడం జరిగిందని సదాశివుని లక్ష్మణ్రావు, పి. ఆర్ఎస్ఎస్ ఎన్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు**




Forwarded
శిష్ట కరణ"లేఖ"
జాతి కి భాగ్యరేఖ.
జ్వలించే మయూఖ.
.... వ్యవస్థాపక బృందానికి
అభినందనలు.
..... కుప్పిలి వెంకటరాజారావు ఆమదాలవలస. 18:18



# ఐక్యవేదిక విశేషాలు

## మన కార్యక్రమాల ప్రగతి

**నైపుణ్య అభివృద్ధి** - సర్టిఫైడ్ లీడర్‌షిప్ మరియు హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌స్కిల్ మాస్టర్ ట్రైనర్ అయిన శ్రీ నరేష్ పట్నాయక్‌తో సిరీస్‌ను ప్రారంభించాము. అందరు అభిమానంగా NP అని పిలిచే నరేష్, ఆధునిక కాలంలో ఉపాధి, ఉద్యోగ పనితీరు మరియు వ్యాపారంలో కూడా విజయవంతం కావడానికి కమ్యూనికేషన్ నైపుణ్యాల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన కొందరు టీనేజర్ లతో అతను సంభాషించారు. NP గారి కార్యక్రమం పాల్గొన్న వారందరినీ బాగా ఆకట్టుకొని మరింత ఆత్రుత పెంపొంచేదిగా ఉంది. ఈ సందర్భంలో కొందరు సీనియర్లు సాంకేతిక, సాఫ్ట్‌వేర్‌తో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని చేర్చడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**వ్యాపార వేదిక** - ఈ వేదిక యొక్క భావన మరియు ఉద్దేశ్యం పాల్గొనేవారికి వివరించబడింది. ఈ వేదికతో మన సమాజ యాజమాన్యంలోని ఉన్న వ్యాపారాల కొలను నిర్మించడానికి రాబోయే SKIV వెబ్‌సైట్‌తో అనుసంధానించబడుతుంది. ఇది మన సంఘ సభ్యులు వ్యక్తిగత అవసరాలు మరియు సంబంధిత ప్రదేశాల ఆధారంగా లబ్ది పొందేవిధంగా ఒక వ్యాపార పర్యావరణ వ్యవస్థను చక్కగా నిర్మిస్తుంది. అంతేకాక ఇది ప్రభుత్వ కార్యక్రమాలు మరియు స్టార్టప్‌లకు సంబంధించిన అవకాశాల కోసం సమాచార కియోస్క్‌గా కూడా పనిచేస్తుంది.

**వివాహవేదిక** - అత్యంత గణ్యమైన ఈ ప్రయత్నం గురుంచి చాల మంది అడుగుతున్నారు. SKIV బృందం ఒక నమూనాను రూపొందించడానికి మ్యాట్రిమోనియల్ ఏజెన్సీలతో చర్చించడం ప్రారంభించింది. ప్రారంభ దశలో ఉన్న ఈ ప్రక్రియ రాబోయే కొద్ది వారాల్లో ఒక చిన్న మోడల్‌తో ప్రారంభించాలని మేము ఆశిస్తున్నాము.

**డేటా ఫారం** - దీని అమలు కోసం ఉత్తమ పద్ధతులను తెలుసుకోవడానికి మేము ఇతర డేటా సేకరణ సమూహాలతో చర్చిస్తున్నాము. కొత్త సంవత్సరం ప్రారంభంలో ఈ ఫారమ్‌ను బట్వాడా చేయనున్నాము.

**సాంఘిక ప్రసార మాధ్యమ విస్తరణ** - అన్ని తరాల శిష్టకరణ సభ్యులతో కనెక్ట్ కావడం కొరకు, మన సమాజానికి నిర్దిష్టంగా Facebook పేజీ, Instagram పేజీ, మరియు యూట్యూబ్ ఛానల్ ని ప్రారంభించాం. వీటిని మీరు ఎప్పటికప్పుడు చూస్తూ, ఇతర సభ్యులను కూడా ఆలా చేయమని ప్రోత్సహించాలని కోరుతున్నాం.



ఐక్యవేదిక అంకాత్మక బృందం

SISTA Karana IKYA Vedika | Facebook

@sistakaranamikyavedika • Instagram

Sistakaranam Ikya Vedika - YouTube

## లేఖ జట్టు



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533
naraharinath@hotmail.com



రవి కరకవలస
96522 33372
GE.Kravi@gmail.com




నరేష్ దశిమంత్రి
తెలంగాణ
96405 67625



నరసింహారావు మంత్రి
తెలంగాణ
87127 15448



సత్యనారాయణ మూర్తి పి.
తెలంగాణ
95058 13468



రమాకాంత్ ఉరిటి
ఆంధ్ర ప్రదేశ్
70131 07433



అనంత ప్రసాద్ డొంకాడ
99634 36716
globalsistakaranam@rediffmail.com



చంద్రబాబు జేవీ
80748 00939
jvcbabu@gmail.com

సంపాదకీయ బృందం



మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580



శ్రీనివాస లుంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400



బాల గంగాధర్ మంత్రి
పశ్చిమ బెంగాల్
90467 86101

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్ధన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.